# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉండరాదు



**తడిసిన ధాన్యాన్ని బైల్డ్ రైస్ మిల్లులకు చేరావేయాలి**
**రవాణాను వేగవంతం చేయాలి**
**వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

యాలాల మే 29
(వు దయం ప్రతినిధి):-

ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిల్వఉన్నా ధన్యాన్ని స్టాక్ పాయింట్లకు చేరవేయు విధంగా చర్యలు చేపట్టాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పేర్కొన్నారు. శుక్రవారం యాలాల మండల పరిధిలోని లక్ష్మీనారాయణ చౌరస్తాలో బాలాజీ రైస్ మిల్లులో ధాన్యాన్ని పరిశీలించారు. మిల్లు యాజమాన్యం తో వివరాలు తెలుసుకున్నారు. మిల్లులో ధాన్యం నిలువ ఉంచుకోవడానికి వీరు లేకపోతే ఇతర స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసుకోవాలి అన్నారు. అనంతరం యాలాల గ్రామంలో జనగణలో భాగంగా చేపడుతున్న స్వీయ గణన ప్రక్రియ కార్యక్రమాన్ని పరిశీలించారు. అదేవిధంగా యాలాల గ్రామంలోని ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ కేంద్రంలో ఎన్ని బస్తాల ధాన్యం నిల్వ ఉందని కొనుగోలు కేంద్ర నిర్వాహకులు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ఇంకా 25 వేల బస్తాలు నిల్వ ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఇంకా పదివేల గన్ని బస్తాలు కావాలని అడిగారు. గన్ని బస్తాలు కావలిస్తే వెంటనే సరఫరా చేయాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. లారీల వేగవంతం చేసి ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు లేదా స్టాక్ పాయింట్లకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. లారీలలో ధాన్యం వేయడానికి సరైన లేబర్ ఎంతమంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. సరైన లేబర్ ఉంటే లారీలను తెప్పించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. తాండూర్ లో స్టాక్ పాయింట్ లేకపోతే మహబూబ్ నగర్ జిల్లాలో మన జిల్లాకు అవసరమైన గోడౌన్ ఏర్పాటు చేశారని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలోని గోడౌన్లకు ధాన్యాన్ని సరఫరా చేయాలని సూచించారు. వర్షాలు రాకముందే ధాన్యాన్ని పంపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు . ట్రాన్స్పోర్ట్ అధికారితో మాట్లాడి లారీలను వేగవంతం చేసి ధాన్యం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా కస్తూర్బా గాంధీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు వసతులు ఎలా ఉన్నాయని వికారాబాద్ డి ఈ ఓ రేణుక దేవితో కలిసి పరిశీలించారు. అక్కడే నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లను కూడా పరిశీలించారు. ఆయన వెంట తాండూర్ ఆర్డీవో. వికారాబాద్ డీఈవో రేణుక దేవి, యాలాల తాసిల్దార్ గాయత్రి, ఎంపీడీవో శ్రీనిజ. వ్యవసాయ అధికారి శ్వేత, ఆర్ ఐ చరణ్ తదితరులున్నారు.

# కందూరి ఐలయ్య నీ స్థాయికి మించి మాట్లాడొద్దు

***బీసీ సంఘం పేరు చెప్పకొని బీసీ నాయకులను విమర్శించడమేనా నీ పనా ?**
*** నీవల్ల అయితే మీ నాయకులను రైతుల వద్దకు తీసుకురా అంటూ సవాల్ విసిరిన బీఆరెస్ నాయకులు**

కొండపాక
వుదయం ప్రతినిధి మే 29

బీసీ సంఘం పేరు చెప్పుకొని తిరుగుతున్న కందూరి ఐలయ్య రైతుల పక్షాన పోరాడుతున్న బీఆరెస్ బీసీ నాయకులను విమర్శించడమేనా నీ పని అంటూ ప్రశ్నించారు బీఆరెస్ యూత్ నాయకులు. బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు చిక్కుడు భాను ముదిరాజ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, మైనార్టీ నాయకులు ఎండి ముగ్దుమ్ లు శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో కందూరి ఐలయ్య పైన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.అష్టకష్టాలు పడి రైతులు పండించిన వరి ధాన్యం ప్రభుత్వం సరైన సమయంలో కొనుగోలు చేయకపోవడంతో, రైతులు పడుతున్న బాధలు చూసి రైతులకు మద్దతుగా నిలబడడమే బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ చేసిన తప్పులాగా కనపడుతుందా మీకు అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో నీకు అబద్రతభావంఏర్పడి, ఇలా బీఆరెస్ నాయకులపైన అనవసరమైన మాటలు మాట్లాడితేనే నీకు గుర్తింపు లభిస్తుంది అని ఆశపడుతున్నట్టువ్ అన్నారు. నూనె కుమార్ లాంటి నాయకులను తిడితే గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పార్టీని నమ్ముకుని ఉన్నవాళ్లను కాదని నీకేమైనా పదవి ఇస్తారేమో అని ఆశపడుతూ, పగటి కలలుకంటున్నావా అని ప్రశ్నించారు.మళ్ళీ ఇలాంటి మాటలు మాట్లాడితే నీ గతమేందో ఆధారాలతో బయటపెడుతాం అన్నారు. నీ లాగపూటకొక పార్టీ మారే వ్యక్తి నూనె కుమార్ యాదవ్ కాదని,గత 25 సంవత్సరాలుగా నమ్ముకున్న పార్టీ కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం ఒకే పార్టీలో ఉంటు క్రియాశీల నాయకులుగా పనిచేస్తున్న ఉద్యమ నాయకుడు నూనె కుమార్ ను తిడితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.ఈ కార్యక్రమంలో కేమ్మసారం సంతోష్, చిక్కుడు సాయికిరణ్, పబ్బోజు వినయ్, రోడ్డ రాజేందర్, యుగేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత మగ్గాలను పరిశీలించిన కలెక్టర్



నారాయణపేట టౌన్ మే 29
(వుదయం ప్రతినిధి)

నారాయణ పేట జిల్లా కేంద్రం లోని గాంధీ నగర్ వీధిలో గల చేనేత సహకార సంఘం (లిమిటెడ్ ) కార్యాలయంలో చేనేతే మగ్గాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పరిశీలించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికు లు ఏ విధంగా మగ్గాలను నేస్తున్నారు ? వారికి రోజువారీ కూలీ ఎంత చెల్లిస్తున్నారని చేనేత జౌళి శాఖ అధికారి బాబును అడి గి తెలుసుకున్నారు. మగ్గం పై ఓ చేనేత కార్మి కురాలు నేస్తున్న కాటన్ చీరను ఆమె పరిశీలించారు. చేనేత కార్మి కుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లాలో ఉన్నటువం టి మొత్తం సంఘాలకు,చేనేత కార్మికులకు ప్రభుత్వం ద్వారా ఏ ఏ పథకాలు అమలు జరుగుతు న్నాయని ఏ డీ ని ప్రశ్నించ గా నేతన్న పొదుపు, నేతన్న భద్రత, నేతన్న భరోసా, క్లస్టర్ డెవలప్మెంట్,స్కీములు ,క్యాష్ క్రెడిట్, వ్యక్తిగత రుణాల మాఫీ చేనేత కార్మికులకు వర్తిస్తుందని ఏ డీ బాబు కలెక్టర్ కు వివరించారు. నేత కార్మికులు చేతితో నేసిన నారాయణపేట కాటన్ చీర ను జిల్లా కలెక్టర్ కొనుగోలు చేశారు.

# షార్ట్‌సర్క్యూట్‌తో బులోరోలో తీసుకు




**వెళుతున్న పశువుల గాసం దగ్ధం.**

నారాయణఖేడ్ మే 29 వదయం.

నారాయణఖేడ్ మండల్ తుర్కపల్లి గ్రామంలో శుక్రవారం బొలెరో వాహనంలో పీర్ల తండా కు చెందిన రైతు రాజు, తన పశువుల మేత కోసం తుర్కపల్లి కి చెందిన రైతు భూపాల్ రెడ్డి నుండి, గడ్డిమోపులను ఖరీదు తీసుకొని బొలెరో వాహనంలో తరలిస్తుండగా డ్రైవర్ విద్యుత్ తీగలను గమనించకుండా బండిని తోలడంతో అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి బొలెరో వాహనంలో ఉన్న పశువుల దాసం దగ్గర అయిపోయింది. అక్కడే ఉన్న స్థానికులు పక్కనే బోర్ మోటర్ ఆన్ చేసి గడ్డిమోపులను కింద పడేయడంతో వాహనంకు ఎలాంటి ప్రమాదం జరగలేదు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే బొలెరోలో ఉన్న గడ్డి మొత్తం దగ్ధమయ్యాయి.
ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే సుమారు రూ.10 వేల మేర ఆస్తినష్టం సంభవించినట్లు యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.

# డాక్టర్ మంద సురేఖా రెడ్డికి సన్మానం

నాగర్ కర్నూల్ మే 29
(వుదయం ప్రతినిధి)



సురవరం ప్రతాపరెడ్డి 130 వ జయంతి సందర్భంగా "రవీంద్ర భారతి" లో నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన ప్రధాన ఉపాధ్యాయురాలు డాక్టర్ మంద సురేఖ రెడ్డి ని మలుగు అంజయ్య "శతావధాని" సారథ్యంలో జరిగిన "శతావధానం" లో ఘనంగా సన్మానించారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ,తెలంగాణ సాహిత్య అకాడమి సౌజన్యంతో, గోల్కొండ సాహితీ కళా సమితి, విశ్వభారతి మ్యాక్ సొసైటీ. లి,నక్క వెంకటమ్మ యాదవ్,నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషనల్ స్పోర్ట్స్ ఫౌండేషన్, తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యం లో "తెలంగాణ వైతాళికుడు" సురవరం ప్రతాపరెడ్డి 130 వ జయంతి సందర్భంగా "రవీంద్ర భారతి"లో గురువారం రాత్రి మలుగు అంజయ్య "శతావధాని" సారథ్యంలో జరిగిన "శతావధానం" లో డాక్టర్ మంద సురేఖా రెడ్డిపాల్గొని ఆశువు పృచ్ఛ కురాలిగా నేటి కాలం లో గో సంపద, ప్రకృతి వ్యవసాయ పంటలు,దేశివాళి విత్తనాలు, వాడకపోవడం వల్ల, విష రసాయనాలతో పండించిన పంటలు, కొత్త వంగడాలతో సత్తువ లేని తిండి కూరగాయలు,పండ్లు, ధా న్యాలు, వీటివల్ల అనారోగ్యాల బారిన పడుతూ ప్రకృతికి జీవ వైవిధ్యానికి తీవ్ర నష్టం జరుగుతుంది. ఆరోగ్య భాగ్యం లేకుండా పసిపిల్లలు పెద్దలు జీవరాశులు భూ జల వాయు కాలుష్యానికి గురవుతున్నారు అనే ఈ అంశం మీద ఆశువు పృచ్ఛకురాలిగా పాల్గొన్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి, దైవజ్ఞ సరస్వతీ శర్మ,గోల్కొండ సాహిత్య కళా పీఠం అధ్యక్షులు అర్ధ చంద్ర కాంత్ రెడ్డి, ప్రసిద్ధ కవి గంటా మనోహర్ రెడ్డి,శ్రీ బడేసాబ్, తదితరులు డాక్టర్ మంద సురేఖా రెడ్డిని ఘనంగా సన్మానం చేశారు. డాక్టర్ మంద సురేఖా రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు.

# గ్రామీణ నీటి వనరుల పరిరక్షణలో ఉపాధి హామీ పనులు కీలకం



**రైతులకు ఉపయోగపడేలా చెరువు పనులు పూర్తి చేయాలి**

నాగర్ కర్నూల్ మే 29
(వుదయం ప్రతినిధి)

ఉపాధి హామీ పథకం పనులను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులకు సూచించారు.శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని బీజినపల్లి మండల కేంద్రంలోని కానుగల కుంట చెరువులో కొనసాగుతున్న పూడికతీత ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువులో జరుగుతున్న పనుల పురోగతి, పనుల్లో పాల్గొంటున్న కూలీల సంఖ్య, రోజువారీ పనితీరు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు పూడిక తొలగింపు పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, పనులను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.కూలీలతో మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం ద్వారా వారికి కలుగుతున్న ప్రయోజనాలపై ఆరా తీశారు. పనులకు హాజరవుతున్న ప్రతి కార్మికుడికి సమయానికి వేతనాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. అలాగే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కూలీలకు తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. చెరువుల పూడికతీత ద్వారా భూగర్భ జలాల మట్టాలు పెరగడంతో పాటు సాగునీటి నిల్వ సామర్థ్యం మెరుగుపడుతుందని, గ్రామీణాభివృద్ధి మరియు వ్యవసాయాభివృద్ధికి ఉపాధి హామీ పనులు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను పారదర్శకంగా నిర్వహించి ప్రజలకు మేలు చేకూర్చాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట మండల అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఊర్కొండ వ్యవసాయ ఇన్‌పుట్ దుకాణాలను తనిఖీ



**- ఏవో దీప్తి. స్థానిక ఎస్సై రమాదేవి ఆధ్వర్యంలో తనిఖీలు**

ఊర్కొండ న్యూస్ 28
వుదయం ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం కేంద్రంలో ఈ రోజు ఊర్కొండ మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, ఊర్కొండ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ (S.I) రమాదేవి తో కలిసి మండలంలోని వ్యవసాయ ఇన్‌పుట్ దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో నకిలీ విత్తనాలు, ఎరువుల నిల్వలు, పురుగుమందుల ఉత్పత్తులను పరిశీలించడంతో పాటు డీలర్ల స్టాక్ రిజిస్టర్లు, బిల్ పుస్తకాలు మరియు విక్రయ రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. డీలర్లకు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించడం జరిగింది. అలాగే, * దుకాణంలో లైసెన్స్‌ను స్పష్టంగా ప్రదర్శించడం, * స్టాక్ బోర్డులను ప్రదర్శించడం * రైతులకు తప్పనిసరిగా కొనుగోలు బిల్లులు ఇవ్వడం, * రికార్డులను సక్రమంగా నిర్వహించడం వంటి అంశాలపై సూచనలు ఇవ్వడం జరిగింది.
నకిలీ లేదా అనధికార వ్యవసాయ ఇన్‌పుట్ల విక్రయాలు జరిపిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లు అందేలా చర్యలు కొనసాగుతాయి.

# మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శీల హఠాన్మరణం

**ప్రముఖుల దిగ్భ్రాంతి ...సంతాపం**

నారాయణపేట మే 29
(వుదయం ప్రతినిధి)



నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శీల చంద్ర శేఖర్ రెడ్డి శుక్రవారం మధ్యా హ్నం హఠాన్మరణం చెందారు.చిన్న నాటి నుంచి చంద్ర శేఖర్ రెడ్డి కరుడుగట్టిన ఆర్ ఎస్ ఎస్, బిజెపి కార్యకర్తగా ఉండి 2009 లో తెలంగాణ ఉద్యమ సమయంలో అప్పటి టి ఆర్ ఎస్ లో చేరి మున్సిపల్ ఎన్నికల్లో 6వ వార్డు నుంచి కౌన్సిలర్ గా ఎన్నికయ్యారు.అప్పుడు కాంగ్రెస్, బిజెపి లకు సంపూర్ణ మెజారిటీ లేక పోవడంతో కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చి మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.మృదు స్వభా వంతో ప్రజా సమస్యలు తీర్చుకుంటూ అందరి మనసులు గెలుచుకున్నారు.అలాంటి శీల చంద్ర శేఖర్ రెడ్డి హఠాన్మరణం చెంద డంతో దిగ్భ్రాంతికి గుర య్యారు.బిజెపి,బి ఆర్ ఎస్,కాంగ్రెస్ నాయకు లు,స్నేహ మిత్రమండలి సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు.

# దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మాణం




**విద్య అనేది దేశానికి పునాది**
**మంత్రి వాకిటి శ్రీహరి**

నారాయణపేట టౌన్
మే 29(వుదయం ప్రతినిధి)

దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మాణం అవుతుందని, నేటి విద్యార్థులే రేపటి పౌరులు, శాస్త్రవేత్తలు,దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సృష్టికర్తలని విద్య అనేది ఒక దేశానికి పునాది తరగతి గదిలో పిల్లలకు అందించే నాణ్యమైన విద్య, నైతిక విలువలు, సాంకేతిక పరిజ్ఞానం దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య , క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్స్ లో శుక్రవారం పీ ఆర్ టీ యూ టీ ఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థి విద్యార్థులకు ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవం, అలాగే వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలల హెచ్ ఎం లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పీఆర్టియూ జిల్లా శాఖ ఏర్పాటు చేసిన ఈ ప్రతిభా అవార్డుల కార్యక్రమం విద్యార్థులతో పోటీతత్వాన్ని పెంచుతుందని, అవార్డు తీసుకోవాలని వారిలో కసి పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వాళ్లే ఉన్నత స్థాయికి ఎదిగారని, తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్ళలో కాకుండా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి అని మంత్రి సూచించారు. ప్రభుత్వ బడులు సిరులు అని, ప్రభుత్వ ఉపాధ్యాయులు మనకు ఒక వరం అని మంత్రి అభివర్ణించారు. ప్రభుత్వ పాఠశాల విద్యాబోధన లో మన కష్టం , చెమట బీదరికం ఉంటాయన్నారు. . జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షా ఫలితాలతో పాటు ఎఫ్.ఎల్. ఎన్, ఎస్.ఈ.ఆర్.టి లో మన జిల్లా ర్యాంకు సాధించడం గొప్ప విషయం అన్నారు. అత్యధిక మార్కులు సాధించిన వారిలో ముగ్గురు అమ్మాయిలే అని, జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల కంటే ఎక్కువగా ఉండటం అభినందనీయం అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఎన్ రోల్ మెంట్ పెంచి వచ్చే విద్యా సంవత్సరం ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు మనమంతా కృషి చేద్దాం అన్నారు. విద్యా శాఖ లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని, ప్రభుత్వం కల్పిస్తున్న కొత్త కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రతీ విద్యార్థిలో ఒక కళ ఉంటుందనీ, దానిని ఉపాధ్యాయులు గుర్తించి విద్యార్థులకు దిశా నిర్దేశం చేయాలని, ఉపాధ్యాయులే మార్గ దర్శకులని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన విద్యతోనే సాధ్యం అవుతుందని ఆమె స్పష్టం చేశారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు మంత్రి, ఎమ్మెల్సీ, కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభా అవార్డులను ప్రధానం చేశారు. పీ అర్ టీ యూ జిల్లా అధ్యక్షుడు యాదగిరి జనార్దన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పుర చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, పీఆర్ టి యూ రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి , ఏం ఈవోలు, సెక్టోరల్ అధికారులు విద్యా సాగర్, శ్రీనివాస్, నాగార్జున రెడ్డి, రాజేంద్ర కుమార్, హెచ్ ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దన్నర సంగీత సేవకు గిన్నిస్ గుర్తింపు

**హల్లెల్ మ్యూజిక్ స్కూల్ అభినందన సభ ఘనంగా నిర్వహణ**

సంగారెడ్డి వుదయం :



గత 15 సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులకు సంగీత విద్యను అందిస్తూ సేవలందిస్తున్న హల్లెల్ జయాన్ని పురస్కరించుకుని మే 29, 2026 న గచ్చిబౌలి లోని విక్టరీ ఆడిటోరియంలో గిన్నిస్ “అచీవర్స్ మీట్” ఘనంగా నిర్వహించారు.ఫిబ్రవరి 2, 2026న హైదరాబాదులో జరిగిన గిన్నిస్ కార్యక్రమంలో 22 దేశాల నుండి 2,000 మంది కీబోర్డ్ వాయిద్యకారులు గంటపాటు నిరంతరాయంగా ప్రదర్శన ఇచ్చారు. అందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 777 మంది గిన్నిస్ రికార్డ్ కోసం ఎంపికయ్యారు. డా. పి. అక్షిత ప్రియ కూడా ఈ గిన్నిస్ రికార్డులో చోటు సంపాదించడం విశేషం. ఆమె శ్రీ పల్లికొన జాన్ పాల్, శ్రీమతి రాహేలమ్మ దంపతుల కుమార్తె. ప్రస్తుతం డాక్టర్‌గా సేవలందిస్తూ సంగీత సాధనను కొనసాగిస్తూ ఈ ఘనత సాధించడం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణ ప్రముఖులు, ఉపాధ్యాయులు, వైద్య మిత్రులు డా. అక్షిత ప్రియను మరియు ఆమె తల్లిదండ్రులను అభినందించారు.

# గద్వాల ప్రైవేట్ స్కూళ్లలో నిబంధనలు గాలికేనా?

**ఆట స్థలాలు లేవు...**
**లైబ్రరీలు కనబడవు...**
**బస్సులు రోడ్డుమీదే!**
**విద్యాశాఖ తనిఖీలు ఎక్కడ..?**
**డీఈఓ, ఎంఈఓల పర్యవేక్షణపై ప్రశ్నలు**

గద్వాల మే 29
(వుదయం బ్యూరో)




జోగులాంబ గద్వాల జిల్లా జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల నిర్వహణపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం తప్పనిసరిగా ఉండాల్సిన ఆట స్థలాలు, లైబ్రరీలు, బస్ పార్కింగ్ వంటి కనీస మౌలిక వసతులు లేకుండానే అనేక స్కూళ్లు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయినా విద్యాశాఖ అధికారులు మాత్రం చూసీచూ డనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.భవనాల మధ్య ఖాళీదే ‘గ్రౌండ్’!విద్యార్థుల శారీరక వికాసానికి విశాలమైన ఆట స్థలం ఉండాలని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నా, జిల్లాలోని అనేక ప్రైవేట్ స్కూళ్లలో భవనాల మధ్య ఉన్న చిన్న ఖాళీ ప్రదేశాన్నే “ప్లేగ్రౌండ్” గా చూపిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. కొన్నిచోట్ల పిల్లలు అసలు పరుగెత్తే అవకాశం కూడా లేకుండా ఇరుకైన భవనాల్లోనే తరగతులు నిర్వహిస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పేరుకే లైబ్రరీలుప్రాథమిక పాఠశాలల్లో కనీసం 500 పుస్తకాలు, హైస్కూల్ స్థాయిలో 1500 పుస్తకాలతో లైబ్రరీ ఉండాలని నిబంధనలు ఉన్నా, చాలాచోట్ల అల్మారాలో కొద్దిపాటి పుస్తకాలు పెట్టి “లైబ్రరీ” పేరుతో మోసం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రీడింగ్ రూమ్ అనే మాటే వినిపించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు.రోడ్డుపైనే స్కూల్ బస్సులుస్కూల్ బస్సులకు ప్రత్యేక పార్కింగ్ లేకపోవడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో రోడ్లపైనే బస్సులు నిలిపేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా మారుతున్నాయి. ప్రమాదాలకు అవకాశం ఉన్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. తనిఖీలు చేస్తున్నారా... లేక కాగితాలకే పరిమితమా?ప్రతి ఏడాది డీఈఓలు, ఎంఈఓలు ప్రైవేట్ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి మౌలిక వసతులపై నివేదికలు సమర్పించాలి. నిబంధనలు పాటించని స్కూళ్లపై చర్యలు తీసుకునే అధికారమూ వారికి ఉంది. కానీ జిల్లాలో మాత్రం తనిఖీలు నిజంగా జరుగు తున్నాయా? లేక ఫైళ్లకే పరిమితమవుతు న్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. 2025-26 విద్యా సంవత్స రానికి సంబంధించి జిల్లాలో ఎన్ని స్కూళ్లను తనిఖీ చేశారు? ఎవరిపై చర్యలు తీసుకు న్నారు? అనే వివరాలు ఇప్పటివరకు బహిరంగంగా వెల్లడించకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.తల్లిదండ్రులు అప్రమత్తం కావాలిపెద్ద భవనం... కార్పొరేట్ పేరు చూసి పిల్లలను చేర్పించేముందు తల్లిదండ్రులు స్కూల్లో నిజంగా ఆట స్థలం ఉందా? లైబ్రరీ పనిచేస్తుందా? బస్సులకు సురక్షిత పార్కింగ్ ఉందా? అనే విషయాలను స్వయంగా పరిశీలించాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు. లోపాలు కనిపిస్తే వెంటనే ఎంఈఓ, డీఈఓ కార్యాలయాలకు ఫిర్యాదు చేయాలని కోరుతున్నారు.

# ఘనంగా మహిళా వారోత్సవాలు..




**127 సంఘాలకు 6 కోట్ల 75 లక్షల రుణల పంపిణీ...**
**ఎంపీడీవో విశ్వప్రసాద్**

తాండూర్ ఉదయము ప్రతినిధి మే 29

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం తాండూరు మండల మహిళ సమైక్య భవనంలో బ్యాంక్ లింకేజీ రుణమేల కార్యక్రమం ఏపిఎం బాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు ఎంపీడీవో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న మహిళ సంఘాలు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి కుటుంబాలు అభివృద్ధి చెందాలని సూచించారు ప్రతి సంఘం ప్రతినెలా క్రమం తప్పకుండా రుణాలు సకాలంలో చెల్లించాలని ప్రతి నెల పొదుపు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఏడిపి బ్యాంక్ మేనేజర్ సాగర్,రెడ్డి, టి జి బి మేనేజర్ శ్రీనివాసరావు, మహిళా సమేత అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి సిడిపిఓ శ్రీలక్ష్మి, సీసీలు సత్యనారాయణ, ప్రభు , సయ్యద్, బందప్ప, నరసింహులు, సంధ్య శంకర్, మహిళా సంఘ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు

# అంబులెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

నారాయణపేట మే 29
(వుదయం ప్రతినిధి)



కోటక్ మహీంద్రా బ్యాంక్ సీ ఎస్ ఆర్ కార్యక్రమం కింద ఇచ్చిన కొత్త అంబులెన్స్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక కలెక్టరేట్ ఆవ రణలో శుక్రవారం ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో కోటక్ బ్యాంకు రీజినల్ హెడ్ శ్యామల ఘంటసాల, సర్కిల్ మేనేజర్ చందన్ ఫిలిప్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సత్య ప్రసాద్ , బ్రాంచ్ మేనే జర్ రాఘవేంద్ర గౌడ్ పాల్గొన్నారు.

# టీఆర్ఎస్‌లోకి యువత భారీగా చేరిక



సంగారెడ్డి వుదయం.

: టీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని ఆ పార్టీ జిల్లా నాయకుడు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డిలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు యువకులు టీఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో కవితను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయని అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని అన్ని వార్డుల్లో జెండా పండుగ కార్యక్రమాలను నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.పార్టీ కార్యకర్తలు, యువ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భార్యను హత్య చేసి భర్త ఆత్మహత్య

కొండాపూర్ వుదయం.

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మారేపల్లిలో శుక్రవారం విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఆంజనేయులు(25) తన భార్య యాదమ్మ(21)ను హత్య చేసిన అనంతరం గ్రామ శివారులో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. డీఎస్పీ సత్తయ్య గౌడ్ ఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు ఆరా తీశారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని సీఐ సుమన్ కుమార్ తెలిపారు.
పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రజలకు ఆలస్యం లేకుండా సేవలు అందించాలి




**భూ భారతి, మ్యూటేషన్ కేసుల పరిష్కారంపై అధికారులకు దిశానిర్దేశం, జనగణన ప్రక్రియను ఖచ్చితంగా నిర్వహించాలి, సంక్షేమ పథకాల అమలులో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి, రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి,**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**నాగర్ కర్నూల్ మే 29**
**(వుదయం ప్రతినిధి)**

జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్ అమరేందర్‌తో కలిసి కలిసి ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రెవెన్యూ శాఖ అంశాలు, భూ భారతి, వరి-మొక్కజొన్న ధాన్యం కొనుగోలు, రవాణా సదుపాయాలు, జనగణన, కొత్త రేషన్ కార్డులు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, తదితర కీలక అంశాలపై సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,.... రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు వేగంగా తరలించేలా చర్యలు చేపట్టాలని, రవాణా వాహనాల కొరత లేకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. గన్ని బ్యాగులు, లారీలు ముందుగానే అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యం నిల్వల్లో ఆలస్యం జరిగితే రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందని, ప్రతి కొనుగోలు కేంద్రంలోని నిల్వ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. ఎక్కడైనా తడిసిన వరి ధాన్యం ఉన్నట్లయితే వెంటనే సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో కొనసాగుతున్న తొలి విడత ఇండ్ల సర్వేకు సంబంధించిన జనగణన ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. జనగణనలో పొరపాట్లు లేకుండా సిబ్బందికి తగిన అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో జనగణన గణాంకాలు కీలకమని, ఈ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు.రెవెన్యూ శాఖకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులు, భూ వివాదాలు, భూ భారతి సమస్యలు, మ్యూటేషన్ కేసులు తదితర అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమయపాలనతో సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆక్రమణలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి ,రెవెన్యూ సదస్సులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని, సాదాబైనామా దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, మీసేవ ద్వారా వచ్చే దరఖాస్తులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని గ్రామ స్థాయిలో రెవెన్యూ సిబ్బంది సమర్థవంతంగా పనిచేసి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులను వేగవంతంగా పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి సమయానికి రేషన్ కార్డులు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా పారదర్శకంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రజావాణి, ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రి కార్యాలయాల నుంచి వచ్చే ఫిర్యాదులు, అలాగే హైకోర్టుకు సంబంధించిన కేసుల పరిష్కారాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యతగా తీసుకుని సమయపాలనతో పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా రెవెన్యూ అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా రెవెన్యూ అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాలిథిన్ కవర్లపై అధికారుల హెచ్చరికలు..




**తూతూ మంత్రంగా తనిఖీలేనా?**
**పెద్ద వ్యాపారుల దగ్గర మామూళ్లు**
**చిన్న వ్యాపారులకు జరిమానాలు.**

**సంగారెడ్డి వుదయం.**

సంగారెడ్డి పట్టణంలో నిషేధిత పాలిథిన్ కవర్ల వినియోగం యథేచ్ఛగా కొనసాగుతోంది. ప్రభుత్వం పలుమార్లు నిషేధం విధించినప్పటికీ, పట్టణంలోని కిరాణా దుకాణాలు, కూరగాయల మార్కెట్లు, హోటళ్లు, చిన్న వ్యాపార కేంద్రాల్లో పాలిథిన్ కవర్లు విరివిగా కనిపిస్తున్నాయి. అధికారులు అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ హెచ్చరికలు జారీ చేస్తున్నా, పరిస్థితిలో మాత్రం పెద్దగా మార్పు కనిపించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. శుక్రవారం సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో శానిటరీ ఇన్స్పెక్టర్ సయ్యద్ సాజిద్ ఆధ్వర్యంలో దుకాణాలపై తనిఖీలు నిర్వహించారు. నిషేధిత పాలిథిన్ కవర్లు వినియోగిస్తున్న వ్యాపారులకు నోటీసులు జారీ చేసి, మరోసారి పట్టుబడితే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ కోసం పాలిథిన్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలి. వ్యాపారులు ప్రత్యామ్నాయంగా వస్త్ర సంచులు, కాగితపు కవర్లు వినియోగించాలి" అని సూచించారు.అయితే వ్యాపారులు మాత్రం తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. "మేము హోల్సేల్ మార్కెట్ నుంచి కవర్లు తెచ్చుకుని వినియోగిస్తున్నాం. అమ్మేవారిని నివారించండి. హోల్సేల్ దుకాణాలలో గో దాములలో తనిఖీలు చేయండి. కవర్ల తయారీ కంపెనీలపై చర్యలు తీసుకోకుండా కేవలం చిన్న వ్యాపారులపై జరిమానాలు విధించడం సరైంది కాదు" అని పలువురు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇక వైద్యులు కూడా పాలిథిన్ వినియోగంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్లాస్టిక్, పాలిథిన్ పదార్థాల అధిక వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, ముఖ్యంగా వేడి ఆహార పదార్థాలను పాలిథిన్ కవర్లలో ఉంచడం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలంలో ఇవి క్యాన్సర్ వంటి వ్యాధులకు కారణమయ్యే అవకాశముందని చెబుతున్నారు.ప్రజలు మాత్రం మున్సిపల్ అధికారుల తనిఖీలు కేవలం చూపు కోసం మాత్రమే జరుగుతున్నాయా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. "ఎక్కడ చూసినా పాలిథిన్ కవర్లే కనిపిస్తున్నాయి. నిజంగా నిర్మూలించాలంటే తయారీ కేంద్రాలు, భారీ హోల్సేల్ సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలి




**మహబూబ్ నగర్ మే 29**
**(వుదయం ప్రతినిధి)**

వచ్చే సీజన్ కు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని వ్యవసాయ సహాయ సంచాలకుడు బి. రాంపాల్ అన్నారు. ఆయన అధ్యక్షతన రైతు శిక్షణ కేంద్రం మహబూబ్ నగర్ లో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని డీలర్లకి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నారకాల లభ్యత, నాణ్యమైన విత్తనం అంధుబాటులో ఉంచాలని తెలిపారు. సీడ్ నివేదిక,రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, స్టాక్ బోర్డు నిర్వాహన గురించి వివరించారు. పంట వ్యర్థాలు కాల్చడం వల్ల కలిగే నష్టాలు వివరించారు. పంటల వైవిధ్యీకరణ మరియు వివిధ పంటలు విత్తనాలు అంధుబాటులో ఉంచాలని సూచించారు. అధిక మోతాదు యూరియా వాడుక వల్ల కలిగే నష్టాలు వివరించారు. ఎరువుల బుకింగ్ యాప్ గురుంచి డీలర్ల సందేహాలు నివృత్తి చేసారు .ఈ ప్రోగ్రామ్ లో హన్వాడ, మహమ్మదాబాద్, గండీడ్, కోయిల్కొండ మండల వ్యవసాయ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

# గుడిగానిపల్లిలో నూతన ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి భవనానికి శంకుస్థాపన



**- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**

**ఊర్కొండ న్యూస్ 28**
**వుదయం ప్రతినిధి**

అరబిందో ఫార్మా CSR ఫౌండేషన్ సౌజన్యంతో రూ.1.20 కోట్లతో పాఠశాల నిర్మాణం జూలై 4న మిడ్జిల్ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి : ఎమ్మెల్యే గ్రామీణ విద్యార్థులకు ఆధునిక విద్యా వసతుల కల్పనకే ప్రభుత్వ ప్రాధాన్యం : ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డిఊర్కొండ మండలంలోని గుడిగానిపల్లి గ్రామంలో అరబిందో ఫార్మా CSR ఫౌండేషన్ సౌజన్యంతో నిర్మించనున్న నూతన ప్రాథమిక పాఠశాల భవనం జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు అరబిందో ఫార్మా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.1.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ పాఠశాల భవనం గ్రామీణ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించనుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా కార్పొరేట్ సంస్థలు విద్యారంగానికి చేయూతనివ్వడం అభినందనీయమని పేర్కొన్నారు.శిథిలావస్థకు చేరుకున్న గుడిగానిపల్లి పాఠశాల భవనాన్ని పునర్నిర్మించాలని స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు అరబిందో ఫార్మా సహకారంతో నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించేలా అన్ని సదుపాయాలతో ఈ భవనం నిర్మించబడుతుందని చెప్పారు.అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ ముచ్చర్లపల్లి నుండి జగబోయినపల్లి వరకు 12 కిలోమీటర్ల డబుల్ రోడ్డు మంజూరు అయిందని, అలాగే మాదారం నుండి గుడిగానిపల్లి మీదుగా మల్లాపూర్ వరకు మరో డబుల్ రోడ్డు మంజూరైనట్లు తెలిపారు.జూలై 4న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మిడ్జిల్ మండల పర్యటనకు రానున్నారని, ఉమ్మడి మిడ్జిల్-ఊర్కొండ మండల పరిధిలోని ప్రతి గ్రామానికి రూ.50 లక్షల నుండి రూ.1 కోటి వరకు సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనుల కోసం నిధులు మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అదే రోజు గుడిగానిపల్లి గ్రామ వాసి ధ్యాప గోపాల్ రెడ్డి గారి విగ్రహాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అరబిందో ఫార్మా ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల్లో చిన్నారుల మెదడు వికాసంపై ప్రత్యేక దృష్టి సారించాలి



**'99 డేస్ ప్రజాపాలన'లో భాగంగా ఈసీడీ కార్యకలాపాల పరిశీలన**
**అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్**
**రిలయన్స్ ఫౌండేషన్ సెక్టార్ సమావేశంలో సమీక్ష**

**సిద్దిపేట, మే 29 ( వుదయం బ్యూరో)**

చిన్నారుల సమగ్ర ఎదుగుదలకు తోడ్పడే ప్రాథమిక బాల్య వికాసం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్ సూచించారు. '99 డేస్ ప్రజాపాలన' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె సిద్దిపేట జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. అంబేద్కర్ నగర్ సెక్టార్ పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెక్టార్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న ఈసీడీ కార్యక్రమాల తీరుతెన్నులపై అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.అనంతరం మిట్టపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రిన్సిపల్ సెక్రటరీ సందర్శించారు. కేంద్రంలో చిన్నారుల అభ్యాసానికి అనుకూలంగా రూపొందించిన విద్యా వాతావరణాన్ని, ఆటల ద్వారా నేర్చుకునే వినూత్న విధానాలను ఆమె పరిశీలించారు. ముఖ్యంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన 'బాలనేగి' పెయింటింగ్‌స్‌ను చూసి ఆమె తీవ్ర సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్ మాట్లాడుతూ "చిన్నారుల మెదడు వికాసం, ప్రీస్కూల్ విద్య, స్కూల్ రెడినెస్ (బడికి సిద్ధం చేయడం) వంటి అంశాలపై అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలి. శిశువు జన్మించిన మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను గుర్తించి, వారికి సరైన పోషకాహారం అందేలా చూడాలి. ఈ ప్రక్రియలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత కీలకం అన్నారు.99 డేస్ ప్రజాపాలన' కింద జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో ఈసీడీ కార్యకలాపాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని అధికారులు తెలిపారు. ఇందులో భాగంగ ప్రీస్కూల్ విద్యా కార్యక్రమాలు, ఇండోర్‌అవుట్ డోర్ ఆటలు. చిన్నారుల్లో సృజనాత్మకతను పెంచే కథలు, పాటలు, ఇతర యాక్టివిటీస్, గర్భిణీలు, బాలింతలకు అవగాహన సదస్సులు,ఎక్స్‌క్లూజివ్ బ్రెస్ట్ ఫీడింగ్ (తల్లిపాలు మాత్రమే ఇవ్వడం), కాంప్లిమెంటరీ ఫీడింగ్ (అదనపు ఆహారం) పై అవగాహన, రెస్పాన్సివ్ పేరెంటింగ్, ఎర్లీ స్టిమ్యులేషన్, హోమ్ విజిట్స్, చైల్డ్ ఫీడింగ్ డెమోన్స్ట్రేషన్లు నిర్వహించారు .ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమాలలో జిల్లా సంక్షేమ అధికారి శారద, స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో, ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన నల్లమల జర్నలిస్టులు



**అచ్చంపేట, మే 29:**

నల్లమల ప్రాంత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం ద్వారా తెలియజేశారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచన మేరకు శుక్రవారం హైదరాబాద్ సచివాలయంలోని మంత్రి చాంబర్‌లో కలిసి తమ సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా నల్లమల జర్నలిస్టులకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు హైదరాబాద్ వరకు ఉచిత బస్సు పాస్ సౌకర్యాన్ని విస్తరించాలని కోరారు. అలాగే అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్, బ్రహ్మగిరి కేంద్రాలకు అక్రిడేషన్ కార్డుల పునరుద్ధరణ కోసం ఆన్‌లైన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని, నియోజకవర్గ కేంద్రాల్లో గతం నుంచి కొనసాగుతున్న ఆర్‌సీ ఇన్‌చార్జి అక్రిడేషన్ కార్డులను యథావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.మన్ననూర్ ఐటిడిఏ కేంద్రానికి ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం అక్రిడేషన్లు మంజూరు చేయాలని, పత్రికల సర్క్యులేషన్‌కు సంబంధించిన 2.50 లక్షల నిబంధనను సడలించాలని కూడా మంత్రిని కోరారు. ఈ మేరకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అందించిన సిఫారసు లేఖను మంత్రికి సమర్పించారు. వినతిపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమస్యలను సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం జర్నలిస్టు ప్రతినిధులు ఐఅండ్‌పీఆర్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ జగన్‌ను కలిసి నల్లమల జర్నలిస్టుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మన్ననూర్, బ్రహ్మగిరి కేంద్రాలకు అక్రిడేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన ప్రక్రియ పూర్తయ్యిందని, శనివారం లోగా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకువస్తామని జాయింట్ డైరెక్టర్ తెలిపారు.మన్ననూర్, బ్రహ్మగిరి కేంద్రాలకు అక్రిడేషన్ కార్డుల పునరుద్ధరణకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, జర్నలిస్టు సంఘాల నాయకత్వానికి నల్లమల జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించి సిఫారసు లేఖ అందించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం రాష్ట్ర నాయకులు చందు నాయక్, నల్లమల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండయ్య, ప్రకాష్, లక్ష్మీపతి, బాలస్వామి, కర్నాటి శ్రీనివాసులు, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచవద్దు




**తహసీల్దారులతో వివిధ అంశాలపై సమీక్ష సమావేశం**
**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల మే 29 (వుదయం ప్రతినిధి)**

జనగణన 2027 లో భాగంగా మొదట ఈ ఏడాది చేపట్టిన ఇండ్ల గణనను జూన్ 9వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దారులతో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారు 2.18 లక్షల ఇండ్లు ఉండగా ఇప్పటివరకు ఎన్నుమరేటర్లు దాదాపు 1.79 లక్షల ఇళ్ల గణన పూర్తి చేశారని, మిగిలిన ప్రక్రియను వేగవంతం చేయాల్సి ఉందన్నారు. చార్జ్ అధికారులుగా ఉన్న తహసిల్దార్ లు, తమ పరిధిలోని సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లతో తరచూ మాట్లాడుతూ జిల్లాలో 95 శాతానికి పైగా హౌస్ లిస్ట్ ఆపరేషన్ జరిగేలా కృషి చేయాలన్నారు. భూభారతి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని, ఇతర భూ సంబంధ సమస్యలను కూడా అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పరిష్కారం చూపాలని ఆదేశించారు. జిల్లాలోని రేషన్ దుకాణాలను సంబంధిత మండలాల తహసిల్దార్లు, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసిల్దారులు తరచూ తనిఖీలు చేయాలన్నారు. అలాగే పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా నిఘా ఉంచాలని, అవకతవకలకు పాల్పడే రేషన్ డీలర్లు, సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నివాస ప్రాంతం పక్కనే పౌల్ట్రీ ఫార్మ్‌కు గ్రామస్తుల వ్యతిరేకత



**చెరువు కలుషితమయ్యే ప్రమాదమంటూ ఆందోళన**
**దౌల్తాబాద్ పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు**

**దౌల్తాబాద్ మే 29 (వుదయం):**

దౌల్తాబాద్ గ్రామ శివారులో సంధ్య బ్రీడర్స్ పౌల్ట్రీ ఫార్మ్ ఏర్పాటు గ్రామ ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది. గ్రామంలోని జంగపల్లి వెళ్లే రహదారి మార్గంలో సర్వే నంబర్ 227లో ఉన్న 2 ఎకరాల 9½ గుంటల భూమిలో సంధ్య ఫౌల్ట్రీ ఫార్మ్ పేరుతో కొత్తగా కోళ్ల ఫార్మ్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం గ్రామస్తులు దౌల్తాబాద్ పంచాయతీ కార్యదర్శి నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. గ్రామస్తుల వివరాల ప్రకారం ప్రతిపాదిత ఫార్మ్‌కు సమీపంలోనే చెరువులోకి వెళ్లే వాగు ఉండటంతో కోళ్ల ఫార్మ్ నుంచి వెలువడే వ్యర్థాలు, మురుగు నీరు, దుర్వాసనలు వాగు ద్వారా చెరువులోకి చేరే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దీంతో చెరువు నీరు కలుషితమై గ్రామ ప్రజలు, పశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

అదేవిధంగా పౌల్ట్రీ ఫార్మ్ కారణంగా ఈగలు, దోమలు అధికంగా పెరిగి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని తెలిపారు. ముఖ్యంగా నివాస ప్రాంతానికి సమీపంలో ఫార్మ్ ఏర్పాటు చేయడం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశముందని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం మరియు గ్రామ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సర్వే నంబర్ 227లో పౌల్ట్రీ ఫార్మ్ ఏర్పాటు చేసేందుకు ఎలాంటి అనుమతులు మంజూరు చేయవద్దని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. సంబంధిత స్థలాన్ని అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి నాగరాజు స్పందిస్తూ గ్రామస్తుల ఫిర్యాదును స్వీకరించినట్లు తెలిపారు.సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




**మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద**

**గద్వాల మే 29**
**(వుదయం ప్రతినిధి)**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహిళా వారోత్సవాల సందర్భంగా బలమైన బాల్యానికి వెయ్యి మెట్లు - బిడ్డ తొలి దశలో మెదడు అభివృద్ధి ప్రభావితం చేసే అంశాలు, పోక్సో-2013, షీ బాక్స్ పోర్టల్‌పై మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం దొడ్ల డైరీ ప్రైవేట్ లిమిటెడ్, పుల్లూరులో నిర్వహించినట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చిన్నారుల జీవితంలో తొలి ఐదు సంవత్సరాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ దశలో పిల్లల మెదడు వేగంగా అభివృద్ధి చెందుతుందని, కుటుంబ వాతావరణం, తల్లిదండ్రుల ప్రేమ, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, ఆటలు, ప్రోత్సాహం వంటి అంశాలు పిల్లల మానసిక, శారీరక, భావోద్వేగ వికాసంపై ప్రభావం చూపుతాయని వివరించారు.ముఖ్యంగా బిడ్డ పుట్టిన తర్వాత తొలి రెండు సంవత్సరాలలో మెదడు అభివృద్ధి అత్యంత వేగంగా జరుగుతుందని, ఈ సమయంలో పిల్లలకు సరైన పోషకాహారం, తల్లిపాలు, ప్రేమాభిమానాలు, సానుకూల వాతావరణం కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు. అలాగే చిన్నారుల ఎదుగుదలలో నిర్లక్ష్యం, హింస, భయం, ఒత్తిడి వంటి ప్రతికూల పరిస్థితులు మెదడు అభివృద్ధిపై దుష్ప్రభావం చూపుతాయని సూచించారు. పిల్లలతో సానుకూల సంభాషణ, ఆటలు, కథలు చెప్పడం, ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా వారి అభివృద్ధిని మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు. అనంతరం ఉద్యోగ స్థలాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం , పరిష్కారానికి సంబంధించిన పోక్సో చట్టం-2013 యొక్క ముఖ్య నిబంధనలను వివరించారు. మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన, వేధింపుల రహిత ఉద్యోగ వాతావరణం కల్పించడం ప్రతి సంస్థ యొక్క చట్టబద్ధమైన బాధ్యత అని తెలిపారు. సంస్థలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఏర్పాటు చేయడం, మహిళా ఉద్యోగుల ఫిర్యాదులను గోప్యంగా స్వీకరించడం, వేధింపులపై తక్షణ చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన షీ బాక్స్ పోర్టల్ ద్వారా మహిళలు ఉద్యోగ స్థలాలలో ఎదుర్కొనే లైంగిక వేధింపులపై ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేసుకునే విధానాన్ని వివరించారు. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ, మహిళలకు లభించే చట్టపరమైన రక్షణ, గోప్యత పరిరక్షణ వంటి అంశాలను ప్రైవేట్ ఉద్యోగులకు వివరించారు. ఈ కార్యక్రమంలో దొడ్ల డైరీ హెచ్ ఆర్ మేనేజర్ సూర్య ప్రకాష్, డి సి పి ఓ నరసింహ, డి హెచ్ డబ్ల్యూ, ఫైనాన్షియల్ లిటరసీ కోఆర్డినేటర్ నాగరాజు, ఉద్యోగులు, కార్మికులు, దొడ్ల డైరీ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ (టీఆర్ఎస్) జెండా గద్దెల ఏర్పాటుకు అనుమతివ్వండి



**మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్‌కు దరఖాస్తు అందజేత**

గజ్వేల్, మే 29 పార్టీ పటిష్ఠతలో భాగంగా గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలో పార్టీ జెండా గద్దెల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ (టీఆర్ఎస్) జెండా పండుగ జిల్లా ఇంచార్జి కొట్టాల యాదగిరి ముదిరాజ్ మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్‌కు శుక్రవారం ఒక దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ గజ్వేల్ పరిధిలోని ఇందిరా పార్కు చౌరస్తా, కోట మైసమ్మ ఆలయం, ప్రజ్ఞాపూర్ చౌరస్తా, అలాగే ఆర్ అండ్ ఆర్ నిర్వాసిత కాలనీలలో పార్టీ గద్దెల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. త్వరలోనే ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా పార్టీ నాయకురాలు కల్వకుంట్ల కవిత గజ్వేల్ మున్సిపల్ పరిధిలో పర్యటించనున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకుని జెండా పండుగ కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతున్నట్లు ఆయన వివరించారు.గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు ప్రధాన కేంద్రాల్లో పార్టీ జెండా గద్దెల నిర్మాణం చేపట్టేందుకు అనుమతులు మంజూరు చేయాలని నాయకులు కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జెండా పండుగ రాష్ట్ర పరిశీలకుడు లోక రవిచంద్ర, ప్రముఖ నాయకులు ఇంద్రాగౌడ్, నరేందర్ రెడ్డి, ఎడ్ల నర్సింలు, శ్రీకాంత్, ప్రసాద్, చందు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో వ్యక్తి మృతి



చర్ల మే 29.05.2026వుదయం ప్రతినిధి రోహిణి కార్తెలో ఎండ తీవ్రత ఎక్కువైన నేపథ్యంలో ఎండకు తట్టుకోలేక ఒక వ్యక్తి వడదెబ్బకు గురై మృతి చెందాడు. చర్ల మండలం లక్ష్మీ కాలనీలోని పశువుల కాపరిగా జీవనం సాగించే కొవ్వాసి భీమయ్య (45) రోజు మాదిరిగానే గురువారం కూడా పశువులను మేపేందుకు వెళ్లి వడదెబ్బకు గురయ్యాడు. పశువులను ఇంటికి తోలుకువచ్చిన భీమయ్య తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించే లోగానే మృతి చెందాడు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

# పాలీసెట్ కౌన్సిలింగ్ తొలి రోజు 340 మంది హాజరు



నల్గొండ: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న పాలీసెట్ కౌన్సిలింగ్ ప్రక్రియలో తొలి రోజు 340 మంది విద్యార్థులు ధృవపత్రాల పరిశీలనకు హాజరైనట్లు కళాశాల కోఆర్డినేటర్ సిహెచ్ నరసింహారావు తెలిపారు. కౌన్సిలింగ్ ప్రక్రియను విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు అవసరమైన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో సమయానికి హాజరుకావాలని సూచించారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో ఎ. వెంకటేశ్వర్లు, అజయ్ కుమార్, నరేందర్, నజీమొద్దీన్, రవీంద్ర, వీరేశ్ నాయక్, చంద్రశేఖర్, ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

--- ప్రిన్సిపల్
ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నల్గొండ

**సీసీ కెమెరాలతో గ్రామాలకు రక్షణ కవచం.పెద్దనాగారం స్టేజిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ఎస్ఐ వెంకన్న సర్పంచ్ సోనియా.**



నర్సింహులపేట మే 29 (వుదయం ప్రతినిధి )మండలంలోని పెద్దనాగారం స్టేజి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ భూక్య సోనియా హరిలాల్, ఎస్సై భానోత్ వెంకన్న నూతన సీసీ కెమెరాలను శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. రెండు సీసీ కెమెరాలు విలువ రూ. 25 వేలు ఉంటుందని, సీసీ కెమెరా ఏర్పాటుకు కృషి చేసిన సర్పంచ్, పాలకమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల దొంగతనాలు, అనుమానాస్పద ఘటనలను గుర్తించే అవకాశం ఉంటుందని ఎస్సై వెంకన్న తెలిపారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, దాతలు ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవిబాబు, వార్డు సభ్యులు జగ్గు, పద్మ వెంకన్న, శాంతమ్మ, జయపాల్ రెడ్డి, నాయకులు సప్పిడి వెంకటరెడ్డి, బాణాల ప్రవీణ్, సోమయ్య, భూక్య చందు, మార్క వెంకన్న, గుగులోతు నరేష్, చలమల్ల శ్రీను, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ వేగవంతం చేయాలి



భూపాలపల్లి మే 29(వుదయం విలేకరి)ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి తెలిపారు. ఎస్ఐఆర్--2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛమైన ఓటరు జాబితాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది అని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బి ఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ చేపడుతుండగా, ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భూపాలపల్లి ఆర్డీఓ హరికృష్ణ, అన్ని మండలాల తహసీల్దార్లు, ఆర్ ఐ లు, బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించడం లో వైద్యులు, సిబ్బంది బాధ్యత తో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.



యాదాద్రి భువనగిరి,మే ,29 (వుదయం ప్రతినిధి):శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీ హెచ్ సీ )ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి రోజూ ఓ పి కి రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారని, రోగులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు సంబధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో ఎంత మంది సిబ్బంది పని చేస్తున్నారని,పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది అందరూ రెగ్యులర్‌గా విధులకు హాజరవుతున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్, మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్ల గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకొని, వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ నెలలో పీహెచ్‌సీలో ఎన్ని ప్రసవాలు జరిగాయనీ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎన్ని డెలివరీలు నమోదయ్యాయనీ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు మరింత పెరిగేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు. గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు అందించి, ప్రజల్లో ప్రభుత్వ దవాఖానలపై విశ్వాసం పెంచాలని అన్నారు.ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) రోగులను ఎలా ట్రాక్ చేస్తున్నారనీ అడిగి తెలుసుకున్నారు. షుగర్, బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి నిరంతరం ఫాలోఅప్ నిర్వహించాలని సూచించారు.

ప్రతి నెల పీహెచ్‌సీల పనితీరుపై సమీక్ష నిర్వహిస్తామని, అందులో సిబ్బంది పనితీరుకు రేటింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ మెరుగైన వైద్య సేవలు అందించే బాధ్యత వైద్య సిబ్బందిపైనే ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన సేవలు అందేలా కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మనోహర్, డాక్టర్లు, సిబ్బంది,సంబధిత అధికారులు పాల్గొన్నారు.

# ఛలో కొత్తగూడ పోరుకేక



చర్ల వే ,29 (వుదయం ప్రతినిధి): ఆదివాసీల సమస్యల పరిష్కారం దిశగా జూన్ మూడవ తేదీన పాకాల కొత్తగూడలో జరగనున్న ఆదివాసీ పోరుకేక బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆదివాసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం చర్ల మండలంలోని పలు ఆదివాసి గ్రామాలలో పర్యటించి పోరు కేక కరపత్రాలను ఆవిష్కరించారు. మండలంలోని దేవనగరం, దోసిల్లపల్లి, ఉయ్యాలమడుగు, తిప్పాపురం, పెద్ద మిడిసిలేరు, చిన్న మిడిసిలేరు, కలివేరు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇర్ప రాజు దొర మాట్లాడుతూ చట్టబద్ధతలేని లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. వారి వల్ల ఆదివాసీలు విద్య, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని అన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న ఆదివాసీలకు ఏజెన్సీ సర్టిఫికెట్లు గానీ ఏజెన్సీలో ఉద్యోగాలు గాని లేవని మండిపడ్డారు. ఆదివాసీలు సాగు చేసుకునే పోడు భూములకు పట్టాలు ఇవ్వడం లేదని, గతంలో ఇచ్చిన పట్టాలకు దిక్కు దివాణం లేదని అన్నారు. పోడు భూములకు గిరి వికాస్ బోర్లు, ప్రత్యేక రాయితీలు లేవన్నారు. ఆదివాసీలకు అత్యంత ముఖ్యమైన పెసా చట్టాన్ని కొందరు అధికారులు తుంగలోకి తొక్కుతున్నారని, ఆదివాసీల భవిష్యత్తుకు భద్రత లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసి సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమై పాకాల కొత్తగూడ జూనియర్ కాలేజీలోని గుంజేడు ముసలమ్మ ప్రాంగణంలో జరగనున్న ఆదివాసీ పోరు కేక బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ చర్ల మండల అధ్యక్షుడు శ్యామల తరుణ్, జిల్లా ఉపాధ్యక్షుడు సోడి అనిల్ కుమార్, కలివేరు సర్పంచ్ తెల్లం లక్ష్మణరావు, కలం శ్రీను, పాయం శ్రీదేవి, తుర్రం శాంతా, శ్యామల నీలవేణి, కారం ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం : జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్గొండ, మే 29: ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 64 మంది కుక్కల ప్రేమికులకు కుక్క పిల్లలను దత్తతగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుక్క జంతువులలో అత్యంత విశ్వాసమైనదని, వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న వర్షాకాలంలో కుక్కకాట్లు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీధుల్లో ఎక్కడపడితే అక్కడ ఆహార పదార్థాలు, చెత్తాచెదారం వేయడం వల్ల కుక్కలు ఆహారం కోసం వీధుల్లోకి వస్తాయని, దీంతో చిన్నపిల్లలు, పాఠశాల విద్యార్థులు కుక్కకాటుకు గురయ్యే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. కాలనీలు, వీధులను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. నల్గొండ జిల్లాలో జంతు జనన నియంత్రణ కేంద్రం ఉన్నందున ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కుక్కలను దత్తతగా తీసుకున్నవారు వాటిని జాగ్రత్తగా పెంచుకోవాలని, వీధుల్లో వదలకుండా ఇంట్లోనే సంరక్షించాలని సూచించారు. సమయానికి ఆహారం అందిస్తూ కుక్కల పట్ల ప్రేమ, బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. ప్రజలు కుక్కల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, కుక్కకాట్ల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ వేగవంతం చేయాలి

**ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి**



భద్రాచలం, 29 మే 2026, వుదయం ప్రతినిధి :రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఎస్ఐఆర్--2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని మరింత వేగవంతంగా, పారదర్శకంగా మరియు సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితాలే పునాదిగా నిలుస్తాయని, అందులో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు తప్పనిసరిగా ఉండేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు. భద్రాచలం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటరు జాబితా పూర్తిగా స్వచ్ఛంగా, ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుండి మిగలకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే అనర్హులు, డూప్లికేట్ పేర్లు, మరణించిన వారి పేర్లు, ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలను గుర్తించి జాబితా నుండి తొలగించాలని అధికారులకు సూచించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామాలు, పట్టణాలు, ఏజెన్సీ ప్రాంతాలు సహా ప్రతి ప్రాంతంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓటరు నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని అన్నారు. యువ ఓటర్ల నమోదు పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఓటర్లు స్వయంగా ఎన్నికల కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఓటరు వివరాలను సరిచేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లు ఉన్నా వెంటనే సంబంధిత బీఎల్‌వోలు లేదా ఎన్నికల అధికారులను సంప్రదించి సవరణలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా పారదర్శకమైన, విశ్వసనీయమైన ఓటరు జాబితాను రూపొందించవచ్చని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి -- రైతులకు ఇబ్బంది వద్దు"

**- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



సూర్యాపేట మే: 29(వుదయం ప్రతినిధి)జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం చివ్వెంల మండలం వలభాపురంలోని జగన్మాత పారా బాయిల్డ్ రైస్ ఇండస్ట్రీలో ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను ఆయన పర్యవేక్షించారు. మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేయాలని, మిల్లర్లు దిగుమతిలో జాప్యం చేయకూడదని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. "తరుగు" పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కలెక్టర్ వెంట చివ్వెంల తహసీల్దార్ చంద్రశేఖర్, రైస్ మిల్ యజమాని జగన్ తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు ఆత్మహత్య యత్నం



హసన్ పర్తి మే29 (వుదయం ప్రతినిధి): ధాన్యం కొనుగోలు కేంద్రలో రైతు ఆత్మహత్య చేసుకోవడం హనుమకొండ జిల్లాలో చర్చనీయ అంశంగా మారింది. హనుమకొండ జిల్లా, హసన్ పర్తి మండలం, మడిపల్లి గ్రామానికి చెందిన ముంజ శీను గౌడ్ తన వ్యవసాయ భూమిలో పండించిన వడ్లను, ఐకెపి కేంద్రంలో గత 25 రోజులుగా ఉంచి కొనుగోలు కోసం వేచి ఉన్నాడు. శీను బలవంతంతో ఐకెపి నిర్వాహకులు వడ్లు కాంట చేసిన, లారీలు రావడం లేదని సాకుతో తరలించక పోవడంతో మనస్థాపానికి గురయ్యాడు. దీంతో శీను గౌడ్ శుక్రవారం మధ్యాహ్నం ఒంటి పై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. ఇది గమనించిన తోటి రైతులు వెంటనే శీను వారించి ఆత్మహత్యాయత్నాన్ని విరమింప చేశారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాలో పర్యటించిన మరుసటి రోజే, అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శుక్రవారం మండలంలో పర్యటిస్తున్న సమయంలో రైతు ఆత్మహత్య ప్రయత్నం చేయడం మండల, జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.

# నేడు మంత్రి శ్రీధర్ బాబు చిత్ర పటానికి కృతజ్ఞతగా పాలాభిషేకం



మల్హర్ మే 29(వుదయం ప్రతినిధి)పేద ప్రజలకు ఇచ్చిన హామీలు తమ ప్రాణాలైన అర్పించి అమలు చేసేది దుద్దిళ్ల కుటుంబం మాత్రమేని తాడిచెర్ల, కాపురం భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు, ఈజిసి రాష్ట్ర సభ్యుడు దండు రమేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు తన స్వగ్రామం

ధన్వాడ లో మర్యాదపూర్వకంగా మంత్రి ను కలిసి శాలువా, పులమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఇచ్చిన మాట ప్రకారం జన నేత శ్రీదర్ బాబు తాడిచెర్ల ఓసిపి డేంజర్ జోన్లో ఉన్న ఇండ్ల భూముల పరిహారం ఇప్పించేందుకు ప్రభుత్వం నుంచి రూ.261 కోట్ల నిధులు మంజూరు చేయించారని,కిషన్ రావుపల్లి నుంచి భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు రోడ్డు పనులు వేగవంతం అయ్యేలా కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా బాధితుల తరుపున మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతగా ఆయన చిత్ర పటానికి పాలాభిషేకాలు ప్రత్యేక కృతజ్ఞతలు కార్యక్రమాలను శనివారం చేపట్టనట్లుగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేశారపు చెంద్రయ్య,దన్నపనేని అశోక్ రావు,సురేష్ రావు,పైడాకుల సమ్మయ్య,భిక్షపతి, ఇందారపు శివ,ప్రభాకర్,వొన్న తిరుపతి రావు,తిర్రి అశోక్,కుంట సది,తాండ్ర మల్లేష్,ఆర్టీఐ జిల్లా కోకన్వీనర్ చింతల కుమార్ యాదవ్,కార్యవర్గ సభ్యుడు వెంకటస్వామి పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి.

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి మే 29.జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా నిర్వహించి, కొనుగోలు చేసిన వడ్లను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాము తో కలిసి రైస్ మిల్లర్లు, కాంట్రాక్టర్లు, మండల ఏపీఎంలు (డీఆర్డీఏ), నోడల్ అధికారులు (డీసీఓ)లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు సకాలంలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ఓపీఎంఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత ఇన్‌చార్జ్‌లకు సూచనలు చేశారు. జిల్లాలో ఎక్కడా గన్ని సంచుల కొరత, రవాణా వాహనాల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పి సీఈఓ రామ్ రెడ్డి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమా ఉమారాణిలు, జిల్లా రవాణా శాఖ అధికారి శోభన్ బాబు, డీఎంసీఎస్ సంధ్యారాణి, డీసీఎస్ఓ, కిష్టయ్య, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి సంబంధిత అధికారులు బొల్లికుంట పిపిసి సెంటర్ ను తనిఖీ చేశారు. పీపీసీలో నిల్వ ఉన్న ధాన్యం బస్తాలను రేపటిలోగా మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖ అధికారులు రైతులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హసన్ పర్తి మే29 (వుదయం ప్రతినిధి):మండల పరిధిలోని పెంబర్తి గ్రామం నుండి అంబాల గ్రామం వరకు రూ.1 కోటి 50 లక్షల నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నాణ్యమైన రహదారుల నిర్మాణం ఎంతో అవసరమని అన్నారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామాల మధ్య మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడటంతో పాటు ఆర్థిక కార్యకలాపాలు కూడా వేగవంతం అవుతాయని తెలిపారు. పెంబర్తి నుండి అంబాల వరకు నిర్మించనున్న ఈ బీటీ రోడ్డు వల్ల రెండు గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు మరియు అత్యవసర సేవల వినియోగదారులకు ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపడుతోందని తెలిపారు. నియోజక వర్గంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పారు. ప్రజల సంక్షేమం, గ్రామాల సమగ్రాభివృద్ధే తన ధ్యేయమని పేర్కొన్న ఎమ్మెల్యే, నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్, మాజీ సర్పంచ్ జోరిక పూల, మండల, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## సీసీ కెమెరాలతో గ్రామాలకు రక్షణ కవచం.పెద్దనాగారం స్టేజిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ఎస్ఐ వెంకన్న సర్పంచ్ సోనియా.

నర్సింహులపేట మే 29 (వుదయం ప్రతినిధి )మండలంలోని పెద్దనాగారం స్టేజి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ భూక్య సోనియా హరిలాల్, ఎస్సై భానోత్ వెంకన్న నూతన సీసీ కెమెరాలను శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. రెండు సీసీ కెమెరాలు విలువ రూ. 25 వేలు ఉంటుందని, సీసీ కెమెరా ఏర్పాటుకు కృషి చేసిన సర్పంచ్, పాలకమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల దొంగతనాలు, అనుమానాస్పద ఘటనలను గుర్తించే అవకాశం ఉంటుందని ఎస్సై వెంకన్న తెలిపారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, దాతలు ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవిబాబు, వార్డు సభ్యులు జగ్గు, పద్మ వెంకన్న, శాంతమ్మ, జయపాల్ రెడ్డి, నాయకులు సప్పిడి వెంకటరెడ్డి, బాణాల ప్రవీణ్, సోమయ్య, భూక్య చందు, మార్క వెంకన్న, గుగులోతు నరేష్, చలమల్ల శ్రీను, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హసన్ పర్తి మే29 (వుదయం ప్రతినిధి):మండలం పరిధిలోని సుదనపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.10 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు, అంగన్‌వాడీ భవనాన్ని శుక్రవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, అధికారి కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గ్రామాల్లో మెరుగైన మౌలిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి రహదారులు, విద్యా, ఆరోగ్య, సంక్షేమ రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సుదనపల్లి లో నిర్మించిన సీసీ రోడ్డు వల్ల గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని అన్నారు. అలాగే నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనం ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు మెరుగైన సేవలు అందే అవకాశం కలుగుతుందని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు, ప్రాథమిక విద్యా బోధనకు అనుకూలమైన వాతావరణం కల్పించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి పనిని దశల వారీగా పూర్తి చేస్తూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ అభివృద్ధి పనులు పూర్తికావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆకారపు లక్ష్మి – లింగస్వామి, ఉప సర్పంచ్ ఆళ్ల దేవేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజు, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూరు ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి తో పాటు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐసిడిఎస్ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**--జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



లక్షెట్టిపేట్, మే 29 (వుదయం న్యూస్): ధాన్యం కొనుగోళు వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జై యోగేశ్వర రైస్ మిల్లును తహసిల్దార్ కుమార్ దీపక్ తో కలిసి సందర్శించి ధాన్యం దిగుమతి, సిఎంఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనాల ప్రకారం న్యాయమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు చెమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం దాదాపు 1లక్ష 60 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు. హమాలీల సమస్యను అధిగమించేందుకు స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి, దిగుమ తి వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సరించిందని, కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని నిర్దేశిత సిఎంఆర్ లక్ష్యాలలో నిర్ణీత గడువులోగా పూర్తిచేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లుల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి శ్రీధర్ బాబు చిత్ర పటానికి కృతజ్ఞతగా పాలాభిషేకం



మల్హర్ మే 29(వుదయం ప్రతినిధి) పేద ప్రజలకు ఇచ్చిన హామీలు తమ ప్రాణాలైన అర్పించి అమలు చేసేది దుద్దిళ్ల కుటుంబం మాత్రమేని తాడిచెర్ల, కాపురం భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు, ఈజిసి రాష్ట్ర సభ్యుడు దండు రమేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య అన్నారు.శుక్రవారం రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు తన స్వగ్రామం ధన్వాడ లో మర్యాదపూర్వకంగా మంత్రి ను కలిసి శాలువా, పులమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఇచ్చిన మాట ప్రకారం జన నేత శ్రీదర్ బాబు తాడిచెర్ల ఓసిపి డేంజర్ జోన్లో ఉన్న ఇండ్ల భూముల పరిహారం ఇప్పించేందుకు ప్రభుత్వం నుంచి రూ.261 కోట్ల నిధులు మంజూరు చేయించారని,కిషన్ రావుపల్లి నుంచి భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు రోడ్డు పనులు వేగవంతం అయ్యేలా కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా బాధితుల తరుపున మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతగా ఆయన చిత్ర పటానికి పాలాభిషేకాలు ప్రత్యేక కృతజ్ఞతలు కార్యక్రమాలను శనివారం చేపట్టునట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేశారపు చెంద్రయ్య,దన్నపనేని అశోక్ రావు,సురేష్ రావు,పైడాకుల సమ్మయ్య,భిక్షపతి, ఇందారపు శివ,ప్రభాకర్,వొన్న తిరుపతి రావు,తిర్రి అశోక్,కుంట సది,తాండ్ర మల్లేష్,ఆర్టీఐ జిల్లా కోకన్వీనర్ చింతల కుమార్ యాదవ్,కార్యవర్గ సభ్యుడు వెంకటస్వామి పాల్గొన్నారు.

## కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని గిరిజనుల సమస్యలు పరిష్కరించండి : గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గారిని కోరిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు



ఆసిఫాబాద్:( వుదయం ప్రతినిధి )కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనానికి విచ్చేసిన తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా ని మర్యాదపూర్వకంగా కలిసిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారికి వినతిపత్రం అందజేస్తూ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గిరిజనలు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం గిరిజనుల హక్కులకు సంరక్షకులుగా గవర్నర్ వ్యవహరిస్తారని తెలిపారు. మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక అనేకమంది గర్భిణీ స్త్రీలు సకాలంలో ఆసుపత్రుల్లో ల్లో చేరలేక పోతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులను దామాషా నిష్పత్తి ప్రకారం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పెసా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, గిరిజన ప్రాంతాల్లో వైన్ షాపులను కట్టడి చేయాలని మరియు లోక్ భవన్లో ట్రైబల్ సెల్ ఏర్పాటు చేసి గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన గవర్నర్ గారు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవా లక్ష్మి, ఎమ్మెల్సీ దండే విటల్, కలెక్టర్ హరిత, గవర్నర్ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, ఎస్పీ నికితా పంత్, ఐటిడిఏ పి.ఓ మకరందు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**చింతామణి చెరువు కట్టపై పారి శుద్ధ్య పనుల పరిశీలన**
**మున్సిపల్ ఛైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి**



ధర్మపురి,మే29 (వుదయం ప్రతినిధి):మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన, ఆహ్లాదకర మైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా మున్సిపల్ అధికారులు నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమా లను చేపడుతున్నారని ధర్మపురి మున్సిపల్ ఛైర్‌పర్సన్ వేముల. నాగలక్ష్మి తెలిపారు.?శుక్రవారం పట్టణంలోని చింతామణి చెరువు కట్టపై జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆమె స్వయంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సంద ర్భంగా చెరువు పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించాలని,మురుగునీరు ని ల్వ ఉండకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారు లను,పారిశుద్ధ్య సిబ్బందిని ఆదే శించారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పట్టణం లో పరిశుభ్రతను మరింత మెరు గుపరచాలని స్పష్టం చేశారు.
?పట్టణంలోని ప్రతి వార్డు, ప్రతి ప్రాంతం పరిశుభ్రంగా ఉండేలా మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఈ పారిశుద్ధ్య పరిరక్షణలో కేవలం అధికారులు మాత్రమే కాకుండా ప్రజలు కూడా భాగస్వాములు కావాలి. ఇండ్లలో ని చెత్తను ఎక్కడపడితే అక్కడ రోడ్లపై, డ్రైనేజీల్లో వేయకుండా మున్సిపల్ వాహనాలకే అందించి సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించాలి.?ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ అధికారి మహేష్, మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు,పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గడ్డివాము దగ్ధం



లక్షెట్టిపేట్, మే 29 (వుదయం న్యూస్): గడ్డివాము దగ్ధమైన ఘటన లక్షెట్టిపేట్ మండలంలోని జెండా వెంకటాపూర్ గ్రామంలోని కొత్తపల్లిలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ముత్యాల రాజయ్య ఇంటి సమీపంలో ఉన్న గడ్డివాము కు ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి.ఈ విషయాన్ని గ్రామస్తులు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో సుమారు 60 ఆస్తి నష్టం వాటిల్లిందని గ్రామస్తులు తెలిపారు.

# తడిసిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలి : మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



నాగిరెడ్డి పేట్, వుదయం నాగిరెడ్డిపేట మండలం గొలిలింగాల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సందర్శించారు. రెండు నెలల క్రితం రైతులు ఆరబెట్టుకున్న వడ్లు ఇప్పటికీ కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు.కొనుగోలు కేంద్రాల్లో వడ్లు పేరుకుపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం తడిసి మొలకలు వస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం దారుణమన్నారు. రైతులు రాత్రింబవళ్లు కల్లాల వద్ద కాపలా కాస్తూ ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ పై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. వెంటనే కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.రాబోయే రెండు రోజుల్లో కల్లాల్లో ఉన్న మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి,బారసా మండల అధ్యక్షులు గుర్రాల సిద్దయ్యా, గోపాల్పేట్ సర్పంచ్ వంశీ కృష్ణ గౌడ్,ధర్మారెడ్డి సర్పంచ్ లక్ష్మినారాయణ, రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గంజాయిపై డాగ్ స్క్వాడ్ తో పోలీసుల మెరుపు తనిఖీలు



ధర్మపురి,మే 29(వుదయం ప్రతినిధి): జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి పట్టణంలో గంజాయి, ఇతర నిషేధిత మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం పోలీసు లు శుక్రవారం విస్తృ త తనిఖీలు చేపట్టారు.డీఎస్పీ పురు షో త్తం రెడ్డి సూచనలతో సీఐ రాంన ర్సింహారెడ్డి,ఎస్సై మహేష్ తమ సిబ్బం దితో కలిసి యాంటీ డ్రగ్ నార్కో టిక్ టీమ్,ప్రత్యేకంగా శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు.?పట్టణంలోని ప్రముఖ కాలేజీల పరిసర ప్రాంతాలు, కిరాణా దుకాణాలు, టీ స్టాళ్లు, పాన్ షాపులు, బస్టాండ్ సహా పలు అనుమానాస్పద స్థావరాలను డాగ్ స్క్వాడ్ సహా యంతో జల్లెడ పట్టారు.ఈ సందర్భంగాసీఐ మాట్లా డుతూ గంజాయి వంటి వ్యసనాలు యువత భవిష్యత్తును,ఆరోగ్యాన్ని,కుటుంబాలను నాశనం చేస్తా యి.ఇలాంటి నిషేధిత పదా ర్థాలకు యువత దూరంగా ఉండా లి.ఎక్కడైనా గంజాయి విక్రయాలు లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీ సులకు సహకరించాలి. జిల్లాలో మాదక ద్రవ్యాల రవాణా, విక్ర యాలు జరిపేవారిపై కఠిన చర్య లు తీసుకుంటాం.?ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది,నార్కోటిక్ విభాగానికి చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్ పట్టణంలోని సర్వే నెం :53 లోని స్మశాన వాటికను కబ్జా నుండి రక్షించాండి.

**– ఆర్డీవో కీ పిర్యాదు చేసిన ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు**

కరీంనగర్ మే 29(వుదయం ప్రతినిధి); కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ నగర్ , వ్యవసాయ మార్కెట్ ఏరియా పరిధిలో సర్వే నెం. 53లోని ప్రభుత్వ భూమిని, స్మశాన వాటికను కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, సర్వే నెం. 53 పూర్తి విస్తీర్ణం కొలిపించి, కబ్జా చేసిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని స్మశాన వాటికకు అప్పగించాలని ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, 27 డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల తంగేళ్ల కిరణ్ కుమార్ ఆర్డీవో ను కలసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా బండారి శేఖర్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలోని ప్రభుత్వ భూమి సర్వే నెం. 53 కోట్ల రూపాయల విలువ చేసే భూమిని కబ్జా చేసి గోడలు నిర్మించి గేట్లు పెట్టుకుంటే రెవిన్యూ, మున్సిపల్ అధికారులు మొద్దు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. గత 50 సంవత్సరాలుగా అంబేద్కర్ నగర్, 27వ డివిజన్ కాలనీ వాసులు ఎవరైనా చనిపోతే స్మశాన వాటికకు తీసుకువెళ్లడానికి, మళ్లీ రావడానికి ఈ (దారిని) రోడ్డును ఉపయోగించేవారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి





యాదాద్రి భువనగిరిమే ,29 (వుదయం ప్రతినిధి): ఈ సందర్భంగా కేంద్రంలో అందిస్తున్న సేవలు, పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.కేంద్రంలో ప్రస్తుతం ఎంత మంది పిల్లలు ఉన్నారని, వారు ఏఏ వయస్సు వారు పిల్లలు ఉన్నారని వివరాలు తెలుసుకున్నారు. అలాగే పిల్లల సంరక్షణ, శిక్షణ కోసం ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నానీ అడిగి తెలుసుకున్నారు.

పిల్లలకు అందిస్తున్న విద్య, పునరావాస సేవలు, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కేంద్రానికి నిర్మిస్తున్న నూతన భవన పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణం ప్రస్తుతం ఏ దశలో ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవనం త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంకా కేంద్రానికి అవసరమైన సదుపాయాలు ఏమున్నాయో వివరాలు అడిగి తెలుసుకొని,

అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ విద్యా సంవత్సరంలో కేంద్రం నుండి పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రోత్సహించారు. దివ్యాంగ పిల్లలకు విద్యతో పాటు ఆత్మవిశ్వాసం కల్పించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఆటో డ్రైవర్ అరెస్ట్
# 18 గ్రాముల బంగారం, ఆటో స్వాధీనం




సూర్యాపేట మే: 29(వుదయం ప్రతినిధి)మహిళను ఆటోలో ఎక్కించుకుని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి బెదిరించి బంగారు పుస్తెలతాడు దొంగిలించిన కేసులో సూర్యాపేట పట్టణ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 18 గ్రాముల బంగారు పుస్తెలతాడు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు.చివ్వెంల మండలానికి చెందిన 65 ఏళ్ల ధనలక్ష్మి ఖమ్మం అండర్‌పాస్ వద్ద నిలబడి ఉండగా, ఆటో డ్రైవర్ ఆమెను ఎక్కించుకుని ఖమ్మం రోడ్డులోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. పోలీసులు తనిఖీ చేస్తున్నారని నమ్మబలికి, తర్వాత కత్తితో బెదిరించి 18 గ్రాముల బంగారు పుస్తెలతాడు దోచుకుని పరారయ్యాడు.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా ఆటో నంబర్‌ా 24ఎజ 5480 గుర్తించారు. నిందితుడు ఆత్మకూరు మండలం కోటపాడుకు చెందిన భూతం మహేష్ (22)గా తేలింది. అతను సూర్యాపేట శ్రీనివాసనగర్‌లో అద్దె ఇంట్లో ఉంటూ ఆటో నడుపుతున్నాడు. తిరుపతమ్మకు డబ్బులు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ దొంగతనం చేసినట్లు పోలీసులు తెలిపారు.ఎస్సై వెంకన్న ఆధ్వర్యంలోని బృందం నిందితుడిని అదుపులోకి తీసుకుని బంగారం, ఆటో స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించింది. దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన ఎస్సై వెంకన్న, సిబ్బంది శ్రీరాములు, రామనర్సయ్య, టెక్నికల్ టీంను సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య అభినందించారు.

### ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ సెలక్షన్స్ -- మే 31న

**ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్-9, అండర్-15 బాల, బాలికల చెస్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్, కార్యదర్శి ఎల్. సతీష్ కుమార్ తెలిపారు.**



సూర్యాపేట మే:29(వుదయం ప్రతినిధి)మే 31వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో ఈ సెలక్షన్స్ జరుగుతాయి. పోటీల్లో గెలుపొందిన వారిని హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు పంపిస్తామని, విజేతలకు షీల్డ్స్, ప్రశంసా పత్రాలు అందజేస్తామని వారు చెప్పారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా చదరంగం క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అసోసియేషన్ కోరింది.వివరాలకు: ఎల్. సతీష్ కుమార్, కార్యదర్శి -- 9394753343

# చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా



సత్తుపల్లిని మే 28 (వుదయం ప్రతినిధి )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలనా – ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యాచరణ లో భాగంగా శుక్రవారం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో ని 23 వార్డులు నుండి పేద కుటుంబ మహిళలకు ఎమ్మెల్యే రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అందజేశారు.ఇందిరా మహిళా శక్తి " చీరలను మహిళలు ఒక శక్తి గా ఈ సమాజం ఎదగాలి అని కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ తెలంగాణ రాష్ట్రశీ లో మహిళలు ప్రాధాన్యత కల్పిస్తూ అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని, ఎమ్మెల్యే రాగమయి దయానంద్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గురించి మహిళలకు వివరించారు, డ్వాక్రా కార్యక్రమాలు పై ఎమ్మెల్యే మట్ట పూర్తి అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్,సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్,మున్సిపల్ చైర్మన్ రోహన బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, మహిళా కౌన్సిలర్స్ తోట సుజాల రాణి, విరివాడ అపర్ణ, దేవ జ్యోతి,కర్నాటి విజయలక్ష్మి, ఉప్పు నాగమణి,నసీమ షరీఫ్, గుంట్రు సూర్య నజీర్ మట్టా ప్రసాద్, జగ్గానాథం శ్రీను, దేవి స్వీట్ శ్రీను, మందపాటి ప్రభాకర్ రెడ్డి,

శరత్ చంద్ర,హకీమ్, గ్రాండ్ మౌలాలి,దూదిపాల రాంబాబు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య,

కమల్ పాషా, మహిళలు, మున్సిపల్ ఉద్యోగులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు....

# డిప్లొమా ఫలితాల్లో సాయిస్ఫూర్తి విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

**జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి మరోసారి ఘనత చాటిన విద్యార్థులు**

**కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల అభినందనలు**



సత్తుపల్లి మే 29 (వుదయం ప్రతినిధి ) / బి.గంగారంఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలంలోని బి.గంగారం గ్రామంలో డిప్లొమా నాలుగవ/ఐదవ సంవత్సరం సెమిస్టర్, ఫైనల్ పరీక్ష ఫలితాలను ఇటీవల ఎస్‌బీటీఈటీ హైదరాబాద్ విడుదల చేసిన సంగతి విదితమే. ఈ ఫలితాల్లో సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల డిప్లొమా విభాగం విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాలో ఉత్తమ స్థానంలో నిలిచి కళాశాల ఘనతను పునరావృతం చేశారని కళాశాల సెక్రటరీ ఉ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు.బ్రాంచీల వారీగా విద్యార్థులు సాధించిన ఫలితాలురెండవ సంవత్సరండిప్లొమా ఇన్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్1. పాలోజు గీతాశ్రీ -- 24393-జూ-030 -- 9.75/102. బైరెడ్డి శివాని -- 24393-జూ-019 -- 9.31/10
3. పఠాన్ హయతునిషా -- 24393-జూ-007 -- 9.50/10
డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ ఉ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్
1. విశ్వనాదుని యశ్వంత్ -- 24393-జుజ-007 -- 8.75/10
2. కకనబోయిన హేమంత్ సాయి -- 24393-జుజ-012 -- 8.25/10డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ ఉ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్1. తాటి అభిషేక్ రాజావర్ధన్ రావు -- 24393-జుజు-008 -- 9.63/10
2. కీర్తి కిశోరసాయిచరణ్ -- 24393-జుజు-007 -- 7.69/10
మూడవ సంవత్సరండిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ ఉ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్1. బంటు జ్యోష్నవి ప్రియా -- 23393-జుజ-006 -- 6.89/102. పగిళ్ల సాయి -- 23393-జుజ-014 -- 6.26/103. కేతేపల్లి ప్రత్యుష -- 23393-జుజ-003 -- 6.26/10
డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ ఉ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్1. ధరావత్తు ఆశ్రీత -- 23393-జుజు-011 -- 6.95/102. 2. బండారి జెశ్వంత్ -- 23393-జుజు-007 -- 6.48/10మొదటి సంవత్సరండిప్లొమా ఇన్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్1. గోడ యశ్వంత్ -- 25393-జూ-005 -- 9.63/102. సయ్యద్ నజీర్ పాషా -- 25393-జూ-034 -- 9.38/103. తాళ్లూరి వీరవెంకట సత్యతేజేష్ -- 25393-జూ-031 -- 9.25/10డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ ఉ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్1. మిద్దె కృష్ణప్రియా -- 25393-జుజ-004 -- 9.88/102. బూరుగు రాజేష్ -- 25393-జుజ-002 -- 9.13/103. షైక్ వసీం -- 25393-జుజ-007 -- 8.94/10డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ ఉ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్1. పెంటికల నవధీర్ -- 25393-జుజు-004 -- 9.38/102. ఉప్పు షణ్ముఖ్ -- 25393-జుజు-007 -- 8.63/103. షైక్ మొహమ్మద్ పాషా -- 25393-జుజు-003 -- 7.81/10అనేక మంది విద్యార్థినీ, విద్యార్థులు 10కి 10 గ్రేడ్ పాయింట్లు సాధించి జిల్లాలో ప్రథమ స్థానం కైవసం చేసుకోవడంతో పాటు మిగిలిన విద్యార్థులు కూడా 9 ఎస్‌జీపీఏ పైబడి సాధించారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద వర్చువల్ రియాలిటీ సిస్టమ్ (వీఆర్ఎస్) ద్వారా విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రథమ స్థానంలో నిలవడం సంతోషకరమని, విద్యార్థులు తమ ప్రతిభతో జిల్లాకే గర్వకారణంగా నిలిచారని పేర్కొన్నారు. కళాశాల సెక్రటరీ ఉ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి, కళాశాల డిప్లొమా డీన్ తోమండ్రు రాంబాబు మరియు అన్ని విభాగాల హెచ్‌వోఎస్‌లు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంఘం భువనగిరి మండల అధ్యక్షుడిగా పిట్టల పరమేష్



యాదాద్రి భువనగిరి మే 28 (వుదయం ప్రతినిధి ) తెలంగాణ ఉద్యమంలో భువనగిరి మండలంలో కీలకంగా 2009 నుండి 2014 వరకు పనిచేస్తూ అటు కార్మికులను అటు గ్రామాల నుంచి ప్రజలను బోనగిరి కేంద్రంగా కార్యక్రమాల్లో రిలే నిరాహార దీక్షలో మరియు వంట వార్పు కార్యక్రమాల్లో మరి ప్రజల్ని సమీకరించి ఉద్యమ వైపు నడిపించినందుల తనను గుర్తిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ గారు తెలంగాణ ఉద్యమకారుల సంఘం నుండి భువనగిరి మండల అధ్యక్షుడిగా పిట్టల పరమేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈ నియామకము తక్షణము అమల్లోకి వస్తుందని తెలియజేస్తున్నాం మేము త్వరలో భూ పోరాటం నిర్వహించబోతున్నశీ అని రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ గారు తెలిపారు

# ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి ..... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి**
**ప్రతి ఇంటికి బీఎల్‌వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి**
**డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి అభ్యంతరాలు, క్లెయిమ్‌లపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలి**
**రాజకీయ పార్టీలతో నిరంతరం సమన్వయం కొనసాగించాలి**
**లిఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, మే-29:ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అంశంపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీజ, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఇప్పటివరకు చేపట్టిన మ్యాపింగ్ వివరాలను మండలాల వారీగా పరిశీలించి, పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పోరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నా రన్నారు. ఫారం-6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు.ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఆన్‌లైన్ సేవల ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందని వివరించారు.




అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీలతొలగింపు జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలని, 1200 మంది ఓటర్ల సంఖ్య దాటితే కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి బీఎల్‌వో వద్ద ఎన్యుమరేటర్ ఫారాలు తగినంతగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.ప్రతి బీఎల్‌వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు.అంతకుముందు శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఎస్ఐఆర్ -2026 ప్రక్రియ నిర్వహణ, శిక్షణ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులకు ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయక ఎన్నికల నమోదు అధికారులు, బిఎల్ఓలు, సూపర్‌వైజర్లతో సహా ఎన్నికల అధికారులకు శిక్షణా కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్డీసీ రాజేశ్వరీ, ఎలక్షన్ సూపరింటెండెంట్ రాజు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, అన్సరీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో ఉల్లాసం.. దృఢత్వం



తొగర్రాయిలో టీపీఎల్ క్రికెట్ సీజన్-2 ప్రారంభం

కోదాడ, మే 29(వుదయం) క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో కానిస్టేబుల్ యలమర్తి అంబేద్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన టీపీఎల్ క్రికెట్ సీజన్-2 టోర్నమెంట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు. యువత క్రీడలతో పాటు చదువులోనూ రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచి అమరబోయిన ఉమామహేశ్వరి, కాంగ్రెస్ నాయకుడు పులి సులోచనరావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు యలమర్తి రాము, ఉపాధ్యాయుడు యలమర్తి శౌరి, బీఆర్ఎస్ నాయకులు బాలేబోయిన వేలాద్రి, వెంకన్న, క్రీడాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


# పచ్చిరొట్ట ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్గొండ, మే 29: రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న పచ్చిరొట్ట ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ వద్ద ఉన్న నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం లిమిటెడ్ ఆవరణలో ఏర్పాటు చేసిన పచ్చిరొట్ట ఎరువుల విత్తనాల అమ్మక కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను సబ్సిడీపై అందజేస్తోందని తెలిపారు. జీలుగ విత్తనాల కిలో ధర రూ.163.50 కాగా, ప్రభుత్వం కిలోకు రూ.81.75 సబ్సిడీ అందిస్తోందని, రైతులు మిగతా రూ.81.75 చెల్లించి కొనుగోలు చేయవచ్చని పేర్కొన్నారు. 30 కిలోల జీలుగ విత్తనాల బ్యాగ్ ధర రూ.2,452.50గా ఉంటుందని తెలిపారు.అలాగే జనుము విత్తనాల కిలో ధర రూ.155.60 కాగా, ప్రభుత్వం కిలోకు రూ.77.75 సబ్సిడీ అందిస్తోందని, రైతులు మిగతా రూ.77.75 చెల్లించి కొనుగోలు చేయవచ్చని చెప్పారు. 40 కిలోల జనుము విత్తనాల బ్యాగ్ ధర రూ.3,110గా ఉంటుందని వివరించారు.పచ్చిరొట్ట ఎరువుల వాడకం వల్ల నేల సారవంతం పెరిగి, భూసార శక్తి మెరుగుపడి పంట దిగుబడి అధికమవుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రభుత్వం ద్వారా జిల్లాకు 3,500 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు, 500 క్వింటాళ్ల జనుము విత్తనాలు వచ్చాయని, వాటిని జిల్లాలోని వివిధ మండలాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గుమ్మల మోహన్ రెడ్డి, లక్ష్మయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సత్తుపల్లి జేవి ఆర్ డిగ్రీ కాలేజీలో జబర్దస్త్ ప్రోగ్రాం

సత్తుపల్లి మే 29 ( వుదయం ప్రతినిధి ) సత్తుపల్లి జేవిఆర్ డిగ్రీ కాలేజీలో శనివారం సాయంత్రం ఐదు గంటలకు శ్రీ సత్య మెగా ఈవెంట్స్ రాయుడు ఆధ్వర్యంలో ప్రారంభమవుతుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జబర్దస్త్ ఆది టీం హాజరై సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రజలకు హాస్య ప్రదర్శన చేయనున్నారు.ఎంట్రీ పాస్ ?100 రూపాయలు, కాగా విఐపి పాస్ 250 రూపాయలు ఉందని తెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు.



# మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి జైలు శిక్ష, జరిమానా.



నర్సంపేట సీఐ ఎం శ్రీనివాస్.

నర్సంపేట వుదయం ప్రతినిధి జూన్ 29. నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. పట్టుబడిన వారిలో జటోత్ సంపత్ (35), తండ్రి రాములు, మంగలితండ గ్రామం, కెలోత్ సంపత్ (36), రాములుతండ, గూడూరు గ్రామానికి చెందినవారు మద్యం సేవించి వాహనాలు నడిపినారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో వారిని శుక్రవారం నర్సంపేట అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పి. గిరిధర్ ఎదుట హాజరుపరచగా, కోర్టు ఇద్దరికీ రెండు రోజుల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధించింది. అనంతరం వారిని మహబూబాబాద్ జైలుకు తరలించినట్లు నర్సంపేట ఇన్‌స్పెక్టర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు వాహనదారులకు హెచ్చరిక జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# గడ్డం కేశవమూర్తికి పద్మశాలి నేతల సన్మానం!

- కండువాతో సన్మానం, అభినందనల వెల్లువ
- పద్మశాలీల సమస్యల సాధన కోసం కలిసి రావాలని పిలుపునిచ్చిన జిల్లా అధ్యక్షులు ఆనందం



హనుమకొండ, మే 29 (వుదయం ప్రతినిధి) : హనుమకొండ టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన గడ్డం కేశవ మూర్తికి తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా, రాష్ట్ర కమిటీ నేతలు కండువాతో ఘనంగా సన్మానించారు.ఇటీవల జరిగిన హనుమకొండ జిల్లా ఐజేయు యూనియన్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన గడ్డం కేశవమూర్తి హనుమకొండలోని ఆయన నివాసంలో ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపిన పద్మశాలి సంఘ నేతలు. భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించి అటు జర్నలిస్టు సమాజానికి, ఇటు పద్మశాలి సమాజానికి సేవలు అందించాలని జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం కోరారు. ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, జర్నలిజంలో తనకంటూ ప్రత్యేకత చాటుకున్న కేశవమూర్తి కి పద్మశాలి సంఘం తరపున అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైద్య రాజగోపాల్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పులికంటి రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ, భద్రకాళి దేవాలయం ధర్మకర్త బింగి సతీష్ ఉన్నారు.

# ఘనంగా టీపీటీఎఫ్ ఆవిర్భావ వేడుకలు



పెద్దవంగర ,మే 29 (వుదయం ప్రతినిధి):ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాటమే ఏకైక మార్గమని టీపీటీఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ అన్నారు. టీపీటీఎఫ్ 12వ ఆవిర్భావ వేడుకలను మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ సోమారపు ఐలయ్య టీపీటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం మండల అధ్యక్షుడు సతీష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల సాధనలో టీపీటీఎఫ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఉపాధ్యాయుల సర్వీస్ రికార్డుల ఆన్‌లైన్ నమోదు గడువును జూన్ 30 వరకు పొడిగించాలని, ఈ.హెచ్.ఎస్ విధానాలను అందరికీ ఆమోదయోగ్యంగా రూపొందించిన తర్వాతే ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ తీసుకోవాలన్నారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెన్షన్ బకాయిలను వెంటనే చెల్లించాలని, 2026 పదవ తరగతి మూల్యాంకన భృతిని అన్ని జిల్లాలకు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వల్లాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొండ్లే రమేష్, రాజలింగం, భోగ సురేంద్ర కుమార్, చీనూరి దయాకర్, ఉడుగుల యుగేందర్, ధారావత్ దేవేందర్, చిరంజీవి, అలాగే సిఆర్పీలు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉంటా

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



భూపాలపల్లి మే 29 (వుదయం విలేకరి)ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు భూపాలపల్లి 8వ వార్డు జవహర్ నగర్ కాలనీకి చెందిన మల్లెల మల్లారెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే ఎల్‌వోసీ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. ఇప్పటికే రూ.1,50,000 విలువైన ఎల్‌వోసీ మంజూరు చేయించగా, ఎల్‌వోసీ ద్వారా సహాయం అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా తాము అండగా ఉ ంటామని పేర్కొన్నారు.

మల్లెల మల్లారెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన వైద్య సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ పాల్గొన్నారు.

# లిఘనంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీ పి టీ ఎఫ్) ఆవిర్భావ దినోత్సవం

ఉపాధ్యాయ ఉద్యమాల దిక్సూచి టిపిటిఎఫ్‌లి జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య




కొత్తగూడ మే 29(,వుదయం ప్రతినిధి):తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కొత్తగూడ మండల శాఖ ఆధ్వర్యంలో టి పి టి ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం మండల శాఖ అధ్యక్షులు తీగల రమేష్ అధ్యక్షతన స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ 1944లో ఎలిమెంటరీ టీచర్స్ ఫెడరేషన్ గా, ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ గా, 1980వ దశకంలో తెలంగాణ కు విస్తరింపబడి ,తెలంగాణ ఆవిర్భావం తర్వాత తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ గా ఏర్పడి ,ఆనాటి నుండి నేటి వరకు ఉద్యోగ ,ఉపాధ్యాయ ,కార్మిక, కర్షక వర్గాల పక్షాన నిలబడి సమసమాజ స్థాపన కోసం ,ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నటువంటి సంస్థ ఫెడరేషన్ అన్నారు. ఈరోజు ఉపాధ్యాయ సంఘాలుగా చలామణి అవుతున్న సంఘాలన్నీ కూడా టిపిటిఎఫ్ నుండి వేరు కాబడి ఏర్పడిన సంఘాలేనని అన్నారు .అందుకే టి పి టి ఎఫ్ సంస్థ ఉపాధ్యాయ ఉద్యమాలకు దిక్సూచి అన్నారు. నేడు ఉ న్నటువంటి పాలకులు ఉద్యోగులకు ,ఉపాధ్యాయులకు రాజ్యాంగబద్ధంగా రావలసిన పి.ఆర్.సి, డి ఏ ఏరియర్స్ గురించి మాట్లాడితే పట్టించుకోవడంలేదని తక్షణమే పిఆర్సి నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు అన్ని చెల్లించాలని కోరారు .ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్య విధానం తప్పుల తడకగా ఉందని అందులో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సంబంధించి ఏ ఏ హాస్పిటల్స్ లో చికిత్స తీసుకోవాలనే విషయంలో స్పష్టత లేదన్నారు .ఏ ఏ వ్యాధికి ప్రభుత్వం తరఫున ఎంత చెల్లింపులు చేస్తుంది అనే విషయంలో కూడా స్పష్టత లేదన్నారు .కాబట్టి ఆరోగ్య విధానంలో అస్పష్టంగా ఉన్న అసంబద్ధాలను తొలగించి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని అన్నారు .ఆగమేఘాల మీద సర్వీస్ బుక్ అప్డేషన్ చేయాలని ఈనెల 31 వరకు గడువు విధించడం సరైన విధానం కాదని కాలపరిమితి పెంచాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేడ.నరసింహారావు గంగారం మండల ప్రధాన కార్యదర్శి పెనుక వీరస్వామి ఉపాధ్యాయులు యాదగిరి, సూర్యనారాయణ ,సిద్దబోయిన.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి రక్షణగా నిలిచే జవాన్‌తో పోల్చిన రైతును గుర్తించాలి

ధాన్యం కొనుగోళ్లపై మంథని ఎమ్మెల్యే కళ్లు తెరువాలే

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



కాటారం మే 29(వుదయం ప్రతినిధి)ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయడం లేదని, లారీలు వస్తలేవంటూ ఎమ్మెల్యే స్వగ్రామంలో రైతులు రోడ్డెక్కి గగ్గోలు పెడితే నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం కాటారం మండలం రేగుల గూడెంలో శ్రీరుద్ర జిన్నింగ్ మిల్ లో గోదాంలో మూడు రోజులుగా అన్లోడింగ్ కొరకు వెయిటింగ్ లో ఉన్న లారీలు, మాట్లాడుతున్నామని కేంద్రానికి వచ్చి చూడాలని డిమాండ్ చేశారు. కొండంపేట పత్తి మిల్లుకు వెళ్తే అక్కడ నాలుగు రోజులుగా అన్‌లోడ్ కాకుండా లారీలు నిలిచిపోయి ఉన్నాయన్నారు. కాంటా పెట్టే సమయంలో మూడు నాలుగు కిలోల కటింగ్ పెడుతున్నారని, ఇలాంటి పరిస్థితులు ఎప్పుడు లేవన్నారు. ఈ ప్రాంతంతో సంబంధం లేకపోయినా మూడు ఓట్లు ఉన్న కుటుంబానికి 40ఏండ్లు అధికారం ఇచ్చిండ్లని గ్రహించాలన్నారు.ఎమ్మెల్యే తమ్ముడిని కల్లాల కాడికి ఎందుకు పంపిస్తలేవని ప్రశ్నించారు. పదవి ఇచ్చారు కదా ఎందుకు రావడం లేదో సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఇద్దరికి ఉద్యోగాలు ఇవ్వలేదని, రెండు ఇండ్లు ఇవ్వకపోగా కనీసం ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొంటలేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలు చూసి మాట్లాడుతుంటే తిడుతున్నమని బదనాం చేస్తున్నారని అన్నారు. గౌరయ్య తన చెప్పుతో తాను కొట్టుకుంటే ఆ కుటుంబంపై దాడులు చేశారని, చేసిన తప్పుకు మేమే కొట్టుకుంటున్నమని రైతులు అంటున్నారని, కానీ ఆ పరిస్థితి మీకు రాకుండా చూసుకోవాలని ఆయన హితవు పలికారు. కాటారం సబ్ డివిజన్ పోలీసులు అతిగా చేస్తున్నారని అతిత్వరలో జైలుభరో కార్యక్రమానికి శ్రీకారం చుడుతామని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హెచ్చరించారు. మంథనిలో మొదలు అయితది అనుకున్నాం కానీ కాటారంలో మొదలుపెడుతామన్నారు. రైతుల కోసం పోరాటం చేసిన బీఆర్ఎస్ నాయకులపై మీరు కేసులు పెట్టించి చిత్ర హింసలకు గురి చేస్తా ఉన్నరన్నారు. ఖబర్ధార్ కాటారం పోలీసులు ఎంతమంది మీద కేసులు పెట్టుకుంటరో పెట్టుకోండని అన్నారు. అతి త్వరలో కాటారం పోలీస్‌స్టేషన్‌కు బీఆర్ఎస్ పార్టీ నాయకులంతా వస్తం ఎంతమందిపై కేసులు పెట్టి ఏ జైలుకు పంపిస్తరో పంపించదని అన్నారు. ప్రతిపక్షంగా ప్రజల పక్షాన మాట్లాడుతుంటే మా నాయకులపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్న పోలీసుల చిట్టా రాసిపెడుతున్నామని, ప్రతి పేరును పింక్‌బుక్‌లో రాసుకుని మా ప్రభుత్వం రాగానే అమలు చేస్తమని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ వేగవంతం చేయాలి



భూపాలపల్లి మే 29(వుదయం విలేకరి) ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి తెలిపారు.ఎస్ఐఆర్--2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛమైన ఓటరు జాబితాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది అని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బి ఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ చేపడుతుండగా, ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భూపాలపల్లి ఆర్డీఓ హరికృష్ణ, అన్ని మండలాల తహసీల్దార్లు, ఆర్ ఐ లు, బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేత



మహాదేవపూర్ మే 29(వుదయం ప్రతినిధి) ఉప సర్పంచ్ లను గుర్తించాలంటూ రాష్ట్ర ఉపసర్పంచ్ ల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్కం స్వప్న నరేష్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ ల సంఘం నాయకులు శుక్రవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసిన వినతి పత్రాన్ని అందించారు మంథని నియోజకవర్గ అభిమాన నాయకుడైన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాద పూర్వకంగా కలిసి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్రంలో ని ఉపసర్పంచ్ ల పలు అంశాలపై అదేవిధంగా ఉపసర్పంచ్ లకు చెక్ పవర్ ని తప్పకుండా కొనసాగించాలిని గౌరవ వేతనం పెంచుతూ ఉపసర్పంచ్ లకు ప్రత్యేక ఛాంబర్ ని ఏర్పాటు చేయాలని మంత్రి వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో పలు జిల్లాల ఉపసర్పంచ్ ల సంఘం నాయకులు,కార్యవర్గ సభ్యులు మండలాల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# వాకర్స్ ఎన్నికల్లో దొంతి తిరుపతి రెడ్డి ప్యానల్ ను గెలిపించాలి



సుబేదారి, మే 29 (వుదయం ప్రతినిధి) : హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో దొంతి తిరుపతి రెడ్డి ప్యానల్ అభ్యర్థులకు ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని తాళ్లపల్లి రవీందర్ ( జేకె ) కోరారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ తిరుపతి రెడ్డి ప్యానల్ ను అదరిస్తే వాకర్స్ ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు.ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారముతో వాకింగ్ ట్రాక్,మరుగుదొడ్లు,ఓపెన్ జిమ్ గ్రౌండ్ ను పచ్చదనం, పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు. తిరుపతి రెడ్డి హయంలో నే రూ 5 లక్షల ఆదాయం పెరిగిందని గుర్తు చేశారు. ఈనెల 31 ఆదివారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగు ఎన్నికల్లో అధ్యక్షులుగా పోటీ చేస్తున్న సీరియల్ నెంబర్ వన్ దొంతి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా పోటీ చేస్తున్న సీరియల్ నెంబర్ 2 నాగవేల్లి యుగంధర్, ప్రధాన కార్యదర్శిగా పోటీ చేస్తున్న సీరియల్ నెంబర్ 2 బిరుద రాజు రఘుమారాజు, జాయింట్ సెక్రటరీగా పోటీ చేస్తున్న సీరియల్ 2 తాళ్లపల్లి రవీందర్( జెకె ), కోశాధికారిగా పోటీ చేస్తున్న సీరియల్ నెంబర్ 2ఎస్.ఏ.సలీం, కార్యవర్గ సభ్యులుగా సీరియల్ నెంబర్ 2,3ఆడెపు భాస్కర్, సంకెనపల్లి దివాకర్ రెడ్డి లకు మీ అమూల్యమైన ఓటు వేసి బంపర్ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# సెర్ఫ్ ఉద్యోగుల సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు

వెంటనే వేతనాలు పెంచి వీఓఏలను ప్రభుత్వం ఆదుకోవాలి

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మల్హర్ మే 29(వుదయం ప్రతినిధి)420హామీలు, ఆరు గ్యారెంటీల ఆశ చూపి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాలాన్ని గడుపుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కొయ్యూరులో మండల మహిళ సమైఖ్య సంఘం కార్యాలయం వద్ద తెలంగాణ ఐకేపీ వీఓఏ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శిభిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుతున్న రోజులకు అనుగుణంగా ఉద్యోగులకు వేతనాలు పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉ ందన్నారు. పర్మినెంట్ ఉద్యోగులు అయితే వారికి హెచ్ఆర్ఏ పెంచుతారని, కానీ ఇలాంటి ఉద్యోగులకు జీతాలు పెంచకపోతే ఎలా బతుకుతారని ఆయన ప్రశ్నించారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వేతనాలు పెంచి గౌరవించుకున్న చరిత్ర ఉందని గుర్తు చేశారు. 20ఏండ్లుగా పనిచేస్తున్న వీఓఏలు కనీస వేతనం రూ. 20వేలు ఇవ్వాలని డిమాండ్ చేయడం న్యాయమేనన్నారు.కాంగ్రెస్ పార్టీ మానీఫెస్టోలో అనేక అంశాలు పెట్టి వాటిని అమలు చేయకుండా విస్మరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో మంచితనానికి ఎవరూ అతీతులు కారని, సెర్ఫ్‌కు మంత్రిగా ఉన్న సీతక్క అనేక సందర్భాల్లో సెర్ఫ్ ఉద్యోగుల ధర్నా, రాస్తారోకో వద్దకు వచ్చి అనేక మాటలు చెప్పారని ఆయన వివరించారు. ఒక గిరిజన బిడ్డగా ఆకలి కన్నీరు తెలిసిన నాయకురాలైన సీతక్క కాంగ్రెస్ పార్టీ ప్రభావంతో పూర్తిగా మారిపోయారన్నారు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన వారు ఎవరు మారకతప్పదని, మోసం చేయక తప్పదని, మోసం చేసేవారు మాత్రమే కాంగ్రెస్ పార్టీలో ఉంటారని ఆయన అన్నారు. ఇక్కడకు మంత్రి వచ్చి ఇంత తొందరగా కావంటూ చెప్పడం విడ్డూరంగా ఉ ందన్నారు. స్వయంగా మంథని ఎమ్మెల్యే ఈ మానీఫెస్టో రాశాడని, అందులో ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, పదోన్నత కల్పిస్తామని, ఇన్సూరెన్స్ ఇస్తామంటూ పొందుపర్చిన హామీలు పూర్తి చేయకుండా బుకాయిస్తోండ్లన్నారు. మానీఫెస్టో అమలు మీద దృష్టి పెట్టకుండా ప్రతిపక్షాలు మాట్లడితే కేసులు పెట్టడానికి చొరవ చూపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళలను కోటీశ్వరులను చేస్తామని పదేపదే చెప్తున్నారని, కానీ తమకు రెండు పూటల బోజనం పెట్టమని వీఓఏలు కోరుతున్నారని ఆయన అన్నారు.ఆశలు చూపించడం మాని అన్నం పెట్టడం నేర్చుకోవాలని ఆయన హితవు పలికారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, ఆ తర్వాతనే అన్ని వర్గాలకు మేలు జరుగతదన్నారు. ఈ ప్రభుత్వంలో ఏమైతే నిర్వీర్యం అవుతున్నవో మంచి జరుగాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, రాష్ట్ర ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలు గమనించాలన్నారు.

మూడు ఓట్లు ఉన్న కుటుంబం ఏ వర్గానికి మేలు చేయకున్నా 40ఏండ్లుగా ఓట్లు వేసి అదికారం ఇస్తున్నమని, ఉద్యోగాలు కల్పించే శాఖకు మంత్రి అయి ఉండి ఇక్కడ ఎవరికి ఉద్యోగం ఇవ్వలేదని, ఏమీ చేయకుండా ప్రజలతో ఎన్నుకోబడుతాండ్లు కనుకనే రాష్ట్రాన్ని మోసం చేయాలని కాంగ్రెస్ పార్టీ మానీఫెస్టో రాయించిందన్నారు. రాష్ట్రాన్ని మోసం చేస్తున్న మంత్రి మీకు ఓట్లు వేసిన ప్రజల కోసం ఆలోచన చేయాలని ఆయన ఈ సందర్భంగా హితవు పలికారు. కేవలం ఓట్ల కోసమే ఎమ్మెల్యే ప్రజల వద్దకు వస్తారని, ఆయనకు ఈ ప్రాంతంతో ఎలాంటి సంబంధం లేదన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఈ మట్టిలో పుట్టిన వాళ్లు, ఈ ప్రాంతంతో సంబంధం ఉన్న వాళ్లు నాయకులు అయితేనే మేలు జరుగుతుందని ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో టెండర్ల వ్యవహారం పై అనుమానాలు.

కమిషనర్ లేకున్న కాంట్రాక్టు పనులు.

ఏకచక్రాధిపతిగా చైర్మన్

అయోమయ పరిస్థితిలో మున్సిపల్ కార్యాలయం.

పరకాల మే 29 (వుదయం ప్రతినిధి): పరకాల మున్సిపాలిటీ పరిధిలో టెండర్ల నిర్వహణపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. టెండర్ నోటిఫికేషన్ మాత్రమే జారీ చేసి, అవసరమైన ప్రొసీడింగ్స్ పూర్తి కాకుండానే కాంట్రాక్టర్లకు పనులు అప్పగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మున్సిపల్ చైర్మన్ కనుసైగల్లోనే కాంట్రాక్టు పనులు కొనసాగుతున్నాయనే విమర్శలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. మున్సిపల్ కమిషనర్ పాత్ర ఎక్కడా కనిపించకపోవడం, అధికార వ్యవస్థ పూర్తిగా పక్కన పడిందా అనే అనుమానాలకు తావిస్తోంది.మున్సిపాలిటీలో ఏకపక్ష విధానం కొనసాగుతోందని, ప్రజాప్రతినిధులు మరియు అధికారుల సమన్వయం లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. టెండర్ల పారదర్శకత, కాంట్రాక్టుల కేటాయింపు, పనుల నాణ్యతపై ప్రజలు స్పష్టమైన సమాధానాలు కోరుతున్నారు.

ఈ అంశాలపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పూర్తి వివరాలు వెల్లడించాలని స్థానిక ప్రజలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే టెండర్ల ప్రక్రియలో నిబంధనలు పాటించబడుతున్నాయా లేదా అనే విషయంపై విచారణ జరపాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా..

**పార్టీ పటిష్టతకు పాటుపడతా....**

**57 ఎంబీఎన్ఈ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం కు సన్మానం**

**టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర సెక్రెటరీ కొండ్లెపు అర్జున్ (మోచి)**



కోరుట్ల మే 29 (వుదయం ప్రతినిధి) టిపిసిసి ఎస్సి సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర సెక్రటరీగా ఇటీవల నియాకమైన కొండ్లేపు అర్జున్ (మోచి) 57 ఎంబిఎస్సి కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం ను గురువారం సిద్దిపేట లోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈసందర్భంగా కొండ్లెపు అర్జున్ బైరి వెంకటేశం కు శాలువా కప్పి ఆత్మీయ సన్మానం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన షెడ్యూల్ కులాల బలోపేతం కోసం కృషి చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు పాటుపడతానని పేర్కొన్నారు ఇట్టి అవకాశం కల్పించి తన నియామకానికి సహకరించిన పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,శ్రీ పిసిసి డిపార్ట్మెంట్ చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ 57 ఎంబిఎస్సి కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం కి కృతజ్ఞతలు తెలిపారు

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి...

**రైస్ మిల్లుల వద్దా ధాన్యం 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి...**

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత**



జగిత్యాల మే 29 (వుదయం ప్రతినిధి) రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలోని ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రం రాయికల్ మండలంలోని శివమని రైస్ మిల్లును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత ఆకస్మికంగా పరిశీలించారు ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు సూచించారు కేంద్రాలలో హమలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు అలాగే ట్రక్ షీట్ నమోదు ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు కొనుగోలు కేంద్రాలలో పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పరిశీలించాలని రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు అనంతరం రైస్ మిల్లులను తనిఖీ చేసి మిల్లర్లు హమాలీల సంఖ్య పెంచాలని ధాన్యంతో వచ్చిన లారీలను 24 గంటల్లోగా అన్లోడ్ అయ్యే విధంగా చూడాలని రైస్ మిల్లర్లు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని ధాన్యం కొనుగోళ్లు సజావుగా వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ధాన్యం అన్లోడింగ్ లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున నాయబ్ తహసీల్దార్ సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది కేంద్రల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# దగ్ధమైన ఈత వనాలను పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్

మెట్ పల్లి మే 29 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ పెద్దాపూర్ గ్రామాలతో పాటు కోరుట్ల మండలం అయిలాపూర్ చిన్న మెట్పల్లి గ్రామాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాల్లో భారీ ఎత్తున ఈత వనాలు దగ్ధమవడంతో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం పరిశీలించారు ఈ సందర్భంగా దగ్ధమైన ఈత వనాలను పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్ అగ్ని ప్రమాదం వల్ల జరిగిన నష్టంపై బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు ఎన్నో సంవత్సరాల శ్రమతో పెంచుకున్న ఈత చెట్లు అగ్నికి ఆహుతి కావడం బాధాకరమని ఈ ఘటన వల్ల గౌడ కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయన్నారు ప్రభుత్వం పరంగా అందాల్సిన సహాయాన్ని అందించేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు నష్టపోయిన వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు ఈత వనాలు జీవనాధారంగా ఉన్న కుటుంబాలు ఆందోళన చెందవద్దని తాను ఎల్లప్పుడూ వారి వెంటే ఉంటానని భరోసా ఇచ్చారు అగ్ని ప్రమాదాలకు గల కారణాలను పూర్తి స్థాయిలో పరిశీలించి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు బాధితులకు అవసరమైన సహాయం అందించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డుపై జంతువుల కళేబారాలు...

**కళేబారాలు తరలించిన వాహనం సీసీటీవీ పుటేజీలు ఆధారంగా గుర్తింపు...**

**వాహన యజమాని డ్రైవర్ను విచారిస్తున్న పోలీసులు...**



కోరుట్ల మే 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కపిల్ చిట్ ఫండ్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎన్ హెచ్ 63 రహదారిపై గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు జంతువుల కళేబారాలు రోడ్డుపై పడవేశారు సమాచారం అందుకున్న పోలీస్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మున్సిపల్ సిబ్బందిచే వాటిని తొలగించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు బక్రీద్ పండుగ సందర్భంగా ఇట్టి చర్యలకు పాల్పడినట్లు అనుమానించబడిందని వెంటనే సానిటరీ ఇన్స్పెక్టర్ వద్ద ఫిర్యాదు తీసుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు వెంటనే స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి సీసీటీవీ పుటేజీలను పరిశీలించి అట్టి వాహనాన్ని అందుకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడం జరిగిందని ఆ వాహన యజమాని డ్రైవర్ను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టినట్లు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి తెలిపారు

# ఎస్కేఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రారంభమైన పాలిటెక్నిక్ కౌన్సెలింగ్



జగిత్యాల మే 29 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలోని ఎస్కేఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం పాలిటెక్నిక్ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది మొదటి రోజు నుంచే విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై కౌన్సెలింగ్లో పాల్గొన్నారు సుమారు 250 మంది విద్యార్థులు తమ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కౌన్సెలింగ్ ప్రక్రియను పూర్తి చేసుకున్నారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రక్రియ జూన్ 1 2026 వరకు కొనసాగుతుందని తెలిపారు విద్యార్థులు తమ విద్యా భవిష్యత్తుకు సంబంధించిన కోర్సులు కళాశాలల ఎంపికలో జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు పాలిటెక్నిక్ విద్య సాంకేతిక రంగంలో మంచి అవకాశాలను అందిస్తుందని ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని తెలిపారు అందువల్ల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు పాలిటెక్నిక్ కౌన్సెలింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ జివిఆర్ సాయి మాధుకర్ మాట్లాడుతూ కౌన్సెలింగ్ కు హాజరవుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రుల కోసం కళాశాలలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు తాగునీరు విశ్రాంతి అలాగే విద్యార్థులు తమ అవసరమైన ఒరిజినల్ సర్టిఫికెట్లు హాల్ టికెట్లు ఇతర పత్రాలతో సమయానికి హాజరుకావాలని సూచించారు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా ఈ కౌన్సెలింగ్ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వెరిఫికేషన్ ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ పి రాజు పర్యవేక్షణలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించబడింది సిబ్బంది నరేష్ గణేష్ తదితరులు కౌన్సెలింగ్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు సహకారం అందించారు కౌన్సెలింగ్ కేంద్రంలో విద్యార్థులు తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యం చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు







